బహుముఖ ప్రజ్ఞాశాలి.. అంబేడ్కర్

● జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, డీఆర్వో మధుసూదన్‌రావు

రాయచోటిటౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని మాసాపేటలో గల సాయిశుభ కల్యాణ మండపంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు మాండవ్యనది బ్రిడ్జిపై ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి జేసీ, డీఆర్వో మధుసూదన్‌రావు, ఎంఆర్‌పీఎస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అంబేడ్కర్ ఒక గొప్ప రచయిత, గొప్ప ఆర్థిక వేత్త అని కొనియాడారు. అనంతరం డీఆర్వో మధుసూదన్‌రావు మాట్లాడుతూ అంబేడ్కర్ విదేశాల్లో పెద్ద చదువులు చదివినప్పటికీ అంటరానితనానికి గురయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకుడు నరేంద్రబాబు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి జయప్రకాశ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సాంఘిక సంక్షేమశాఖ సిబ్బంది, ఎంఆర్‌పీఎస్ నాయకులు, భారతీయ అంబేడ్కర్ సేన నాయకులు పాల్గొన్నారు.

దార్శనికుడు అంబేడ్కర్ : ఎస్పీ



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ

సమాజంలో అంటరానితనం నిర్మూలన కోసం అక్షరం అనే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు పేర్కొన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పుష్పగుచ్ఛాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, ఆయన ఆలోచనలు రాబోయే తరాలకు కూడా మార్గదర్శకం అని కొనియాడారు. అంబేడ్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విధుల్లో పునరంకితం కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజారమేశ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు వీజే రామక్రిష్ణ, పెద్దయ్య, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొని అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు, తదితరులు


నేత్రపర్వం.. చక్రస్నానం



చక్రత్తళ్వార్‌ను కోనేటి వద్దకు తీసుకెళ్తున్న అర్చకులు



కోనేటిలో చక్రత్తళ్వార్‌కు చక్రస్నానం నిర్వహిస్తున్న దృశ్యం



ధ్వజావరోహణం చేస్తున్న అర్చకులు



సీతారామలక్ష్మణులకు ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు



చక్రస్నానం అనంతరం కోనేటిలో భక్తుల పుణ్యస్నానాలు

● శాస్త్రోక్తంగా ధ్వజావరోహణ
● ముగిసిన కోదండరాముడి వార్షిక బ్రహ్మోత్సవాలు

ఒంటిమిట్ట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో చివరిరోజు అయిన సోమవారం చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నాన ఘట్టాన్ని నిర్వహించారు. సోమవారం వేకువజామునే స్వామివారిని సుప్రభాతంతో మేలుకొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9 గంటలకు సీతారామలక్ష్మణులు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తల్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు. 10 గంటల వరకు ఉత్సవ మూర్తులకు వేడుకగా స్నపన తిరుమంజనం, అభిషేకాలు చేశారు. అనంతరం కంకణబట్టర్ రాజేశ్‌కుమార్ వేదమంత్రోచ్ఛారణల మధ్య చక్రస్నానం నిర్వహించారు. చక్రస్నానం అనంతరం అధిక సంఖ్యలో భక్తులు కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణ ఘట్టం నిర్వహించారు. గరుడపటాన్ని అవనతం చేయడంతో కోదండరాముడి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, అధికారులు హనుమంతయ్య, నవీన్, ఆలయ అర్చకులు వీణారాఘవాచార్యులు, శ్రావణకుమార్, మనోజ్‌కుమార్, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

వైభవం.. వీరభద్రుడి పల్లకీ ఉత్సవం



వీరభద్రాలయంలో పల్లకీ ఉత్సవాన్ని నిర్వహిస్తున్న ఆలయ సిబ్బంది

రాయచోటిటౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో సోమవారం స్వామి, అమ్మవార్ల పల్లకీ ఉత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో డీవీ రమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శంకరయ్య, కృష్ణయ్య స్వాములు వేదమంత్రాల మధ్య వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం మూలవిరాట్‌లను ఉత్సవంపై ఏర్పాటు చేసి బ్యాండు మేళాలతో ఆలయం చుట్టూ మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ భక్తులతో పాటు కన్నడ భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. పల్లకీ ఉత్సవం అనంతరం అర్చకులు పల్లకీ ఉత్సవ విశిష్టత గురించి భక్తులకు వివరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

రేషన్ బియ్యం పంపిణీలో...
గోల్‌మాల్ 7

● గోదాముల దగ్గర నుంచి డీలర్లకు చేరేవరకు అవకతవకలే..
● పైస్థాయి నుంచి కింద స్థాయి వరకు వాటాలే..
● పట్టించుకోని రెవెన్యూ ఉన్నతాధికారులు..

6 జలకాలాటలలో...

రాచమల్లు ఎన్ని అడ్డంకులు సృష్టించినా
రోడ్ల విస్తరణ ఆగదు 7



కమలాపురంలో
పోలీసుల తనిఖీలు 7

నేటి నుంచి ప్యాసింజర్ రైళ్లు
మళ్లీ రద్దు

● పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు దారి మళ్లింపు
● నెల రోజులకు పైగా ప్రయాణికులకు తప్పని తిప్పలు



ములకలచెరువు మీదుగా నడుస్తున్న ప్యాసింజర్ రైలు

ములకలచెరువు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ధర్మవరం - తిరుపతి మార్గంలో నడిచే ప్యాసింజర్ రైళ్లు మళ్లీ రద్దయ్యాయి. ధర్మవరం జంక్షన్‌లో ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా మంగళవారం నుంచి పలు రైళ్లు రద్దు చేస్తూ రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్గంలో ప్రతిరోజూ నడిచే నాలుగు ప్యాసింజర్ రైళ్లను ఉత్తరప్రదేశ్‌లో జరిగిన కుంభమేళాకు మళ్లించడంతో మూడు నెలల పాటు రద్దయ్యాయి. ఈ నెల 1వ తేది నుంచి రాకపోకలు పునరుద్ధరించారు. తిరిగి ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా మంగళవారం నుంచి పగలు, రాత్రి నడిచే నాలుగు ప్యాసింజర్ రైళ్లు రద్దుకానున్నాయి. మంగళవారం నుంచి గుంతకల్లు- తిరుపతి (57404), తిరుపతి - కదిరిదేవరపల్లె(57405), కదిరిదేవరపల్లె - తిరుపతి(57406), బుధవారం నుంచి తిరుపతి - గుంతకల్లు(57403) రద్దవుతాయి. ఈ నెల 15 నుంచి వచ్చే నెల 16, 17, 18, 19వ తేది వరకు వీటిని రద్దు చేశారు. వీటితో పాటు పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను దారి మళ్లించారు. వాటిలో ధర్మవరం జంక్షన్ నుంచి నర్సాపూర్‌కు ప్రతిరోజూ నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లు శ్రీ సత్యసాయి జిల్లా కదిరి వరకే రాకపోకలు సాగిస్తాయి. ధర్మవరం-నర్సాపూర్(17248) రైలు కదిరి నుంచి బయలుదేరి ములకలచెరువు మీదుగా నర్సాపూర్‌కు వెళ్తుంది. అలాగే నర్సాపూర్ - ధర్మవరం ఎక్స్‌ప్రెస్(17247) రైలు కదిరి వరకు మాత్రమే నడుస్తుంది. ఈ నెల 15వ తేది నుంచి వచ్చే నెల 18వ తేది వరకు ఈ రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు కదిరి వరకే రాకపోకలు సాగిస్తాయి. అలాగే తిరుపతి-అమరావతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(12765) రైలు వచ్చే నెల 6, 10, 13, 17వ తేదీ వరకు, అమరావతి-తిరుపతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(12766) రైలు వచ్చే నెల 5, 8, 12, 15 తేదీల్లో రద్దు చేశారు. తిరుపతి -అకోలా ఎక్స్‌ప్రెస్(07605) వచ్చే నెల 9, 16వ తేదీల్లో తిరుపతి, రేణుగుంట, గుత్తి మీదుగా దారి మళ్లించారు. అకోలా-తిరుపతి ఎక్స్‌ప్రెస్(07606) వచ్చే నెల 4, 11వ తేదీల్లో గుత్తి, రేణుగుంట మీదుగా తిరుపతికి దారి మళ్లించారు. అలాగే సికింద్రాబాద్ - తిరుపతి సెవెన్‌హిల్స్ ఎక్స్‌ప్రెస్(12770) వచ్చే నెల 6, 9, 13, 16 తేదీల్లో గుత్తి మీదుగా దారి మళ్లించారు. తిరుపతి - సికింద్రాబాద్ సెవెన్‌హిల్స్(12769) 5, 9, 12, 16వ తేదీల్లో దారి మళ్లించారు. తిరుపతి - సికింద్రాబాద్ పద్మావతి ఎక్స్‌ప్రెస్(12731) 8, 11, 15వ తేదీల్లో, సికింద్రాబాద్ - తిరుపతి పద్మావతి ఎక్స్‌ప్రెస్(12732) 7, 10, 14వ తేదీల్లో దారి మళ్లిస్తూ రైల్వేశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నాలుగు ప్యాసింజర్ రైళ్లు రద్దు కావడంతో పాటు పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు దారి మళ్లించడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులకు అవస్థలు తప్పవు.

క్రికెట్ బెట్టింగ్ జాతర

● ఓ పక్క ఐపీఎల్
● మరో పక్క మహిళా వరల్డ్‌కప్
● అటు పాకిస్తాన్ సూపర్‌లీగ్
● బెట్టింగ్ బానిసలకు యాప్‌లతో వల
● రూ.కోట్లు కొల్లగొడుతున్న వైనం
● ప్రొద్దుటూరులో ఒకరి బలవన్మరణం

నిన్నటిదాకా క్రికెట్ జెంటిల్‌మెన్ గేమ్. కానీ ఇప్పుడది బెట్టింగ్ గేమ్‌గా మారింది. మొన్నటిదాకా క్రికెట్ కేవలం టీవీల్లోనే లైవ్ వచ్చేది. ఇప్పుడు మొబైల్స్‌లోనూ, ఓటీటీ యాప్‌లలో ప్రత్యక్ష ప్రసారాలు వస్తున్నాయి. ఈ గేమ్ లైవ్ వీక్షకులకు ఎంత దగ్గరైందో అదే సమయంలో బెట్టింగ్ కూడా అంతగా పెరిగింది. ఎంతలా అంటే ఈ ఆట పుణ్యమా అని రోజూ కోట్లాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. గత నెల మార్చి 22 నుంచి ఐపీఎల్ మొదలైంది. ఈ నెల 11న పాకిస్తాన్ సూపర్‌లీగ్ మ్యాచ్ మొదలైంది. ఇక మహిళా వరల్డ్ కప్ జరుగుతుంది. అంటే ఇది క్రీడాభిమానులకు జాతర లాంటిది. ఇదే స్థాయిలో బెట్టింగ్‌లు జరుగుతున్నాయి. ఐపీఎల్ మార్చి 22న మొదలైంది. మొత్తం 74 మ్యాచ్‌లు. సోమవారం నాటికి 30 మ్యాచ్‌లు జరిగాయి. ఈ మ్యాచ్‌లతోనే దాదాపు జిల్లాలో రూ.100 కోట్ల మేర బెట్టింగ్‌లు సాగాయంటారు. బెట్టింగ్‌లలో డబ్బులు పోగొట్టుకుని ఒక యువకుడు ప్రొద్దుటూరులో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అదే ఊరిలో ఇటీవల పోలీసులు 23 మందిని అరెస్టు చేశారు. అయినా జిల్లాలో బెట్టింగ్ భూతం ఆగడం లేదు.



(కడప-ఆంధ్రజ్యోతి): వేసవిలో రెండు నెలల పైబడి మ్యాచ్‌లు సాగే ఐపీఎల్ అంటే క్రీడా ప్రేమికులకు పండుగ. దీంట్లోకి ఇప్పుడు బెట్టింగ్ జొరబడింది. జిల్లాలో ఐపీఎల్ మ్యాచ్‌లపై రోజూ భారీ స్థాయిలో బెట్టింగ్ సాగుతున్నట్లు చెబుతున్నారు. రోజూ కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. ఈ 30 రోజుల మ్యాచ్‌లకే దాదాపు రూ.100 కోట్లమేర బెట్టింగ్ జరిగినట్లు చర్చ నడుస్తోంది. బెట్టింగ్‌పై ఉక్కుపాదం మోపాలని పోలీసులకు ఎస్పీ అశోక్‌కుమార్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అయినా ఇవి ఆగడం లేదు. ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులో ఉండడంతో బుకీలు కూడా రూటు మార్చారు. గతంలో బెట్టింగ్ చేసేవారితో ఫోనులో మాట్లాడేవారు. మ్యాచ్ విన్ రేటు ఎంత, మ్యాచ్ విజేత రేటు ఎంత, మధ్యలో బాల్ బాల్‌కు బెట్టింగ్ ఎంత అనేది ఫోనులో కాంటాక్ట్ అయ్యేవారు. పందెం కాసేవారి నుంచి డబ్బులు ముందుగా తీసుకునేవారు. అయితే పోలీసులు ఫోను ట్యాప్ చేస్తుండడంతో వారు రూటు మార్చారు. టెక్నాలజీ ఉపయోగించుకుని ఏకంగా యాప్‌లను తయారుచేశారు.

కుటుంబాలు నాశనం

క్రికెట్ బెట్టింగ్‌కు బానిసలైన వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి, ప్రొద్దుటూరులో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇప్పటి వరకు జిల్లాలో సుమారు వంద కోట్ల మేర డబ్బు పోగొట్టుకున్నట్లు చెబుతున్నారు. రోజుకు రూ.3కోట్ల నుంచి ఐదు రూ.5కోట్ల మధ్య బెట్టింగ్ జరుగుతున్నట్లు చెబుతున్నారు. రోజూ బెట్టింగ్‌లో సింహభాగం కడప, ప్రొద్దుటూరు నిలుస్తుండడం గమనార్హం. ఈ మహమ్మారిబారిన పడిన వారిలో తోపుడుబండ్ల వారి నుంచి విద్యార్థులు, రాజకీయ నేతల వరకు ఉన్నారు. ఇటీవల జిల్లాలో జరుగుతున్న బెట్టింగ్‌లో ముఖ్యమైన పొలిటికల్ నేతలే డబ్బులు పోగొట్టుకుంటున్నారు. కడపలో క్రికెట్ బెట్టింగ్, జూదంలో పేరున్న వ్యక్తి రెండురోజుల క్రితం జరిగిన మ్యాచ్‌లో రూ.18లక్షలు పోగొట్టుకున్నాడని అంటున్నారు. అంతకు ముందు రూ.15లక్షలు ఇలా దాదాపు ఇప్పటికి రూ.50లక్షల వరకు పోయిందంటారు. ఇక ఫైనాన్స్, వడ్డీ వ్యాపారానికి డాన్‌గా పేరొందిన ఓ వ్యక్తి రెండు రోజులక్రితం రూ.30లక్షల వరకు పోగొట్టుకున్నట్లు చెబుతారు. ఓ రాజకీయ నేత అనుచరుడిగా ఉంటూ కడపలో చక్రం తిప్పుతున్న వ్యక్తి రూ.15లక్షలు, ఇంకో రాజకీయ నాయకుడు రూ.20లక్షలు పోగొట్టుకున్నట్లు చెబుతారు. ఇక ప్రొద్దుటూరులో ఓ వ్యాపారి రూ.40లక్షలు, మరొకరు రూ.30లక్షలు, పులివెందులో ఒకరు రూ.15 లక్షలు పోగొట్టుకున్నారని చెబుతారు. ఇవన్నీ నాలుగురోజుల్లో పోగొట్టుకున్నవి.. వెలుగులోకి వచ్చినవి మాత్రమే. ఇంతకు ఎన్నో రెట్లు బెట్టింగ్‌లలో పోగొట్టుకున్నారని సమాచారం. పోలీసులు క్రికెట్ బెట్టింగ్‌పై ఉక్కుపాదం మోపకపోతే ఐపీఎల్ ఐపోయేలోపు ఎందరో రోడ్డున పడేలా ఉన్నారని అంటున్నారు.

పోలీసుల తనిఖీ

బెట్టింగ్‌ను అరికట్టేందుకు పోలీసులు వాహనాల్లో తిరుగుతూ అనుమానం ఉన్న వారి మొబైల్స్ తనిఖీ చేసి బెట్టింగ్ యాప్‌లు ఉన్నాయా అని పరిశీలిస్తున్నారు. అయితే.. బుకీలు బెట్టింగ్ ఆడేవారితో కాంటాక్ట్ అయి యాప్‌ల లింకును గూగుల్ ప్లేస్టోరులో కాకుండా యాప్‌ల లింకు పంపిస్తున్నారు. యూజర్ నేమ్, పాస్‌వర్డ్ పంపిస్తున్నారు. దాన్ని ఓపెన్ చేసుకుని బెట్టింగ్ కాస్తున్నట్లు చెబుతున్నారు. నగదును నేరుగా అకౌంటు టు అకౌంట్ ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఐదు నుంచి పది లక్షలు మించితే హవాలా ద్వారా అందిస్తున్నట్లు సమాచారం. ఇక లింకు ఓపెన్ చేస్తుండడంతో పోలీసుల తనిఖీల్లో బెట్టింగ్‌లు కాసేవారు దొరకడం లేదు. ప్రస్తుతం రాధా ఎక్స్ఛేంజ్, రెడ్డిబుక్, అన్నా బుక్, వీసీ బుక్, ఖేలోయార్, ఆన్‌లైన్ బుక్... ఇలా పలు యాప్‌లలో బెట్టింగ్ కాస్తున్నారు. నాలుగురోజుల క్రితం ప్రొద్దుటూరులో బెట్టింగ్ నిర్వహిస్తున్న 23 మందిని పోలీసులు అరెస్టు చేసి రూ.3లక్షలకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నారు.



నాలుగు రోజుల క్రితం పోలీసులు అరెస్టు చేసిన బెట్టింగ్ రాయుళ్లు

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

భావోద్వేగాలు నిండిన చిత్రం



- ప్రదీప్ చిలుకూరి

'రాజా చెయ్యివేస్తే' ఫేమ్ ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. కల్యాణ్ రామ్ కథానాయకుడిగా నటించారు. ఎన్టీఆర్ ఆర్ట్ బేనర్‌పై అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈనెల 18న సినిమా విడుదలవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు దర్శకుడు ప్రదీప్ చిలుకూరి. "కల్యాణ్‌రామ్‌తో ఓ మాస్ సినిమా చేద్దామని ఆలోచిస్తున్న సమయంలో ఓ ఆసక్తికరమైన ఐడియా పుట్టింది. వెంటనే ఆ లైన్‌ను కల్యాణ్‌రామ్‌కు చెబితే, ఆయనకు నచ్చింది. కానీ, అందులో తల్లి పాత్రలో విజయశాంతి నటిస్తేనే ముందుకు వెళ్దామని చెప్పారు. విజయశాంతికి కూడా తన పాత్ర నచ్చడంతో అంగీకరించారు. ఈ సినిమాలో క్లైమాక్స్ కీలకం. ఓ తల్లి కోసం తనయుడు ఏం చేసినా తక్కువే అని చూపించే పతాక సన్నివేశాలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. 'అమిగో', 'డెవిల్' లాంటి ప్రయోగాత్మక చిత్రాలు చేసిన తర్వాత కల్యాణ్‌రామ్ చేసిన పూర్తి స్థాయి యాక్షన్ చిత్రమిది. భావోద్వేగాలు, అద్భుతమైన పోరాట ఘట్టాలు గల ఈ సినిమా మాస్ ఆడియెన్స్‌తో పాటు కుటుంబ ప్రేక్షకులకూ నచ్చుతుంది. కల్యాణ్‌రామ్, విజయశాంతి మధ్య వచ్చే సన్నివేశాలు, సంభాషణలు, సంగీతం ఈ సినిమాకు ప్రధానాకర్షణ. తప్పకుండా విజయం సాధిస్తుంది" అని చెప్పారు.

సరికొత్త అనుభూతినిస్తుంది



- సంపత్‌నంది

దర్శకుడు సంపత్‌నంది దర్శకత్వ పర్యవేక్షణలో తెరకెక్కిన చిత్రం 'ఓదెల 2'. 2022లో విడుదలై ఘన విజయం సాధించిన 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి ఇది సీక్వెల్. ఈ చిత్రానికి సంపత్ నంది కథను అందించి సమర్పకుడిగా వ్యవహరించారు. అశోక్ తేజ దర్శకత్వంలో మధు నిర్మించారు. ఈ నెల 17న సినిమా విడుదలవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు సంపత్‌నంది. "ఈ సినిమా మొదటి భాగం తీస్తున్నప్పుడు పార్ట్ 2 గురించి ఆలోచించలేదు. కానీ చివరలో లీడ్ అయితే ఇచ్చాం. మొదటి భాగంలో హెబ్బా క్యారెక్టర్ సినిమాకే ప్లస్ అయ్యింది. అందుకే ఇందులో దుష్టశక్తితో పోరాడేందుకు ఓ బలమైన ఫిమేల్ క్యారెక్టర్ ఉంటే బాగుంటుందనిపించి తమన్నా పాత్రను సృష్టించాం. ఓ ఆత్మకు, సూపర్ నేచురల్ పవర్స్‌కు మధ్య జరిగే ఆసక్తికరమైన పోరు ఈ సినిమా కథాంశం. ప్రేక్షకులకు సరికొత్త విజువల్ అనుభూతిని పంచుతుంది. ఈ కథను రాసేందుకు చాలా పరిశోధన చేశాం. శివశక్తి, నాగసాధువులుగా మారతారని, శివాలయాలను శుద్ధి చేస్తారని.. ఇలా ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. ఆ క్రమంలోనే ఈ సినిమాలో శక్తిమంతమైన నాగసాధు పాత్ర తయారైంది. తమన్నా ఇందులో తన లుక్ కోసం చాలా శ్రమించారు. సినిమాలో గ్రాఫిక్స్ పార్ట్ అధికంగా ఉంటుంది. ఆ విజువల్ ఎఫెక్ట్స్ ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచుతాయి. దర్శకుడు అశోక్ ప్రతిభావంతుడు. ఆయన మేకింగ్ అదిరిపోతుంది" అని చెప్పారు.


మరోసారి గెలిపిస్తారనే నమ్మకం ఉంది



నాని

నాని కథానాయకుడిగా 'హిట్' చిత్రాల ఫేమ్ శైలేష్ కొలను తెరకెక్కించిన చిత్రం 'హిట్ 3'. శ్రీనిధి శెట్టి కథానాయిక. వాల్‌పోస్టర్ సినిమా పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మే ఒకటిన చిత్రం విడుదలవుతోంది. ఇటీవలే విడుదలైన టీజర్, పాటలు సినిమాపై అంచనాలను తారస్థాయికి తీసుకెళ్లాయి. సోమవారం చిత్రట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాని మాట్లాడుతూ "ఈ మధ్య వస్తున్న సినిమాల ట్రైలర్‌లు ఆ సినిమాల విడుదలకు ఒక రోజో.. రెండు రోజుల ముందో వస్తున్నాయి. కానీ, ఒకప్పుడు ట్రైలర్‌లు సినిమా విడుదలకు 20 రోజుల ముందే విడుదల అయ్యేవి. అందుకే ఆ పాత రోజుల్ని గుర్తుచేయాలనే ట్రైలర్‌ను ముందుగానే విడుదల చేశాం. తెలుగు ప్రేక్షకులకు పరిచయం లేని ఓ సరికొత్త జానర్‌లో చేసిన చిత్రమిది. కొత్తగా ప్రయత్నించిన ప్రతీసారి ప్రేక్షకులు గెలిపించారు. మే ఒకటిన మరోసారి గెలిపిస్తారనే నమ్మకం ఉంది. నేను యాక్షన్ సినిమాలు చేయాలని కోరుకునే వాళ్లంతా ఆ రోజు థియేటర్లకు వచ్చేయండి. నేను లవ్‌స్టోరీలు, ఫీల్ గుడ్, కామెడీ, కుటుంబ చిత్రాలు చేయాలనుకునే వారు ఆ రోజు కాస్త జాగ్రత్తగా ఉండండి. సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది. బలమైన భావోద్వేగాలతో నిండిన యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులకు పూనకాలు తెప్పిస్తాయి" అని చెప్పారు. "సినిమా యూనిక్‌గా ఉంటుంది. నాని నటన ఈ సినిమాను మరో లెవెల్‌కు తీసుకెళ్తుంది. ప్రతీ సన్నివేశం విజిల్స్ కొట్టేలా ఉంటుంది. 'అర్జున్ సర్కార్' ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతాడు" అని దర్శకుడు శైలేష్ కొలను చెప్పారు.

విజువల్ వండర్



'అమరన్'తో సూపర్‌హిట్ అందుకున్న తమిళ నటుడు శివకార్తికేయన్ నటిస్తున్న చిత్రం 'మదరాసి'. ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో శ్రీలక్ష్మీ మూవీస్ నిర్మిస్తోంది. రుక్మిణీ వసంత్ కథానాయిక. విద్యుత్ జామ్వాల్, బిజు మీనన్, షబీర్, విక్రాంత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా, ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. సెప్టెంబరు 5న చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. విజువల్ వండర్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రాఫర్: సుదీప్ ఎలామోన్, సంగీతం: దేవిశ్రీ ప్రసాద్.

పారితోషికాల్లో వ్యత్యాసం ఎందుకు?



ఇండస్ట్రీలో హీరో, హీరోయిన్ ఒకేలా కష్టపడుతున్నప్పుడు పారితోషికాల్లో వ్యత్యాసం ఎందుకని నటి సమంత ప్రశ్నించారు. కథానాయికలు ఈ విషయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని అన్నారు. సినీ పరిశ్రమలో నెలకొన్న ఈ అసమానతలపై సమంత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'హీరో, హీరోయిన్ సమాన ప్రాతినిధ్యం ఉన్న పాత్రల్లో నటించినప్పటికీ పారితోషికం విషయంలో మాత్రం వ్యత్యాసం ఉంటోంది. పరిశ్రమలో నన్ను ఇబ్బందిపెట్టే విషయాల్లో ఇదొకటి. దీనిలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నా. గత పరిస్థితులను నేను మార్చలేను. మార్పు నాతోనే మొదలవ్వాలని నా సంస్థలో ఇలాంటి వ్యత్యాసం రాకుండా చూసుకుంటున్నాను' అని చెప్పారు.

తమిళ భాషకు డిజిటల్ మెమోరియల్



ప్రపంచ ప్రాచీన భాషగా గుర్తింపు పొందిన తమిళానికి మరింత గుర్తింపు తెచ్చేలా 'డిజిటల్ మెమోరియల్'ని రూపొందించనున్నట్టు సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహ్మాన్ వెల్లడించారు. తమిళ నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన సందేశాన్ని వెల్లడిస్తూ, 'ప్రపంచ స్థాయి భాషలలో పరిణామం చెందుతూ అత్యంత శక్తిమంతమైన భాషగా తమిళం గుర్తింపు పొందింది. తమిళ భాషను ప్రపంచవ్యాప్తం చేయడంలో తమిళ సంఘాల కృషి ముఖ్యమైనది. భాషను బలోపేతం చేయడంతో పాటు సవరణలు చేయడం ద్వారా దానిని సుసంపన్నం చేయడంలో ముఖ్యమైన పాత్రను పోషించాయి. వినూత్నమైన, అర్థవంతమైన మార్గాల్లో తమిళ భాషను తరువాతి తరానికి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మనకుంది. తమిళ సాహిత్యం, సంస్కృతులను డిజిటలీకరణ చేసేందుకు, తమిళ భాషకు మరింత గౌరవం కల్పించేలా తమిళ సాహిత్యాన్ని వివిధ రూపాల్లో ప్రదర్శించేందుకు ఏఆర్‌ఆర్ ఇమ్మర్సివ్ ఎంటర్‌టైన్మెంట్ (ఏఆర్‌ఆర్ స్టూడియో) కృషి చేస్తుంది. తమిళ గౌరవాన్ని డిజిటల్ రెండరింగ్‌గా తయారు చేసేపనిలో నిమగ్నమై ఉంది. ఇది తమిళ భాష భవిష్యత్‌కు ఒక గర్వకారణంగా నిలుస్తుందని భావిస్తున్నాం' అని రెహ్మాన్ పేర్కొన్నారు.

చెన్నై (ఆంధ్రజ్యోతి)

జాట్ దర్శకుడికి తమిళుల హెచ్చరిక



బాలీవుడ్ హీరో సన్నీ డియోల్ హీరోగా తెలుగు దర్శకుడు గోపిచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. ఇటీవలె విడుదలైన ఈ చిత్రాన్ని బహిష్కరించాలని కోరుతూ సోషల్ మీడియా 'ఎక్స్'లో 'బాయ్‌కాట్ మూవీ' హ్యాష్ ట్యాగ్ వైరల్ అవుతోంది. ఎల్‌టీటీఈని ఒక ఉగ్రవాద సంస్థగా ఈ సినిమాలో చిత్రీకరించారంటూ కొందరు తమిళులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులో అడుగుపెడితే దర్శకుడు గోపిచంద్ మలినేనికి తగిన బుద్ధి చెబుతామంటూ పోస్టులు పెడుతున్నారు. ఈ సినిమాలో ఎల్‌టీటీఈ పేరు ప్రస్తావించనప్పటికీ ఆ మార్క్ చూపుతూ సినిమా తీశారని కొందరు తమిళులు ఆరోపిస్తున్నారు.

బాలీవుడ్ చిత్రంలో పృథ్వీరాజ్



'ఎల్-2:ఎంపురాన్' చిత్రంతో దర్శకుడిగా విజయం సాధించారు మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్. ఇప్పుడు బాలీవుడ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారికంగా ప్రకటించారు. మేఘనా గుల్జార్ నిర్మించనున్న 'దైరా' అనే మూవీలో పృథ్వీరాజ్ శక్తిమంతమైన పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనాకపూర్‌ని ఎంపిక చేశారు. ఈ సినిమా గురించి పృథ్వీరాజ్ మీడియాతో మాట్లాడుతూ 'స్క్రిప్ట్ వినగానే ఆసక్తిగా అనిపించింది. ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే పాత్ర నాది. నేను ఇండస్ట్రీకి వచ్చి 25 ఏళ్లు అయిన సందర్భంగా ఈ సినిమాలో నటిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రాజెక్టుపై కరీనా కూడా ఆనందం వ్యక్తం చేశారు' అని చెప్పారు.

ఏదో జరిగినే యెద లోపలా..



రాహుల్ విజయ్, నేహా పాండే జంటగా అశోక్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఖేల్ ఖతమ్ దర్వాజ బంద్'. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై అర్జున్ దాస్యన్ నిర్మించారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా నుంచి 'ఏదో ఏదో..' అనే పాటను చిత్రబృందం సోమవారం విడుదల చేసింది. పూర్ణాచారి సాహిత్యానికి సురేశ్ బొబ్బిలి సంగీతం సమకూర్చారు. కార్తీక్, హరిణి ఆలపించారు. 'ఏదో ఏదో ఏదో జరిగెనే యెద లోపలా, ఏవో ఏవో కలలు విరిసినే, నిన్నా మొన్నా లేదే..' అంటూ ఆకట్టుకునేలా సాగతుందీ పాట.

వేశ్య పాత్ర... రీ ఎంట్రీ!



శివాజీ, నవదీప్, బిందు మాధవి ప్రధాన పాత్రల్లో మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'దండోరా'. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై 'కలర్‌ఫొటో', 'బెదురులంక 2012' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన రవీంద్ర బెనర్జీ ముప్పానేని ఈ చిత్రానికి నిర్మాత. ఈ చిత్రం రెండో షెడ్యూల్ శరవేగంగా సాగుతోంది. 25 రోజులపాటు కొనసాగే చిత్రీకరణలో నటి బిందు మాధవి భాగమయ్యారు. చాలా కాలం తర్వాత బిందు మాధవి ఈ సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ఆమె వేశ్య పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

బావిలో పడ్డ చుక్కల జింక

● కాపాడిన అటవీశాఖ అధికారులు



జింకను కాపాడిన అటవీశాఖ అధికారులు

మదనపల్లెటౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): దారి తప్పి గ్రామంలోకి వచ్చిన ఓ చుక్కల జింక ప్రమాదవశాత్తు పాడుబడిన బావిలో పడిపోయింది. సోమవారం ఉదయం మదనపల్లె మండలం వేంపల్లె గ్రామం శివారులోని అడవిలో నుంచి ఓ చుక్కల జింక గ్రామంలోకి వచ్చింది. ప్రమాదవశాత్తు పాడుబడిన బావిలో పడిపోయింది. గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో డీఆర్‌వో మదనమోహన్, సిబ్బందితో వేంపల్లెకు చేరుకున్నారు. తాడు సాయంతో బావిలోకి దిగి జింకకు ఎలాంటి గాయాలు కాకుండా పైకి తీయించారు. డీఆర్‌వో మాట్లాడుతూ 2-3 ఏళ్ల మధ్య వయసున్న చుక్కల జింకలు వేంపల్లె అడవిలో ఉన్నాయన్నారు. రక్షించిన జింకను అడవిలో వదిలినట్లు డీఆర్‌వో తెలిపారు. ఈ కార్యక్రమంలో చీకిలబైలు బీట్ ఆఫీసర్ ఉమాదేవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

వైభవంగా నరసింహస్వామి కల్యాణం



ప్రత్యేక అలంకరణలో నరసింహ స్వామి

గుర్రంకొండ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): స్వాతి నక్షత్రం సందర్భంగా సోమవారం ఉదయం తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అర్చన, పంచామృతాభిషేకం చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు గోపాల్‌భట్టర్, కృష్ణరాజు, కృష్ణప్రసాద్, అనిల్, గోకుల్, వెంకీ, వరద, ఆలయ సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో అరటి నేలపాలు



ఓబులవారిపల్లె, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అకస్మాత్తుగా ఆదివారం రాత్రి వీచిన గాలులకు అరటిపంట నేలపాలు కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పెద్ద ఓరంపాడు, గాదెల, బొమ్మవరం, బి.కమ్మపల్లె తదితర గ్రామాల్లో రాత్రి 8 గంటల సమయంలో ఉన్నట్టుండి వీచిన గాలులకు అకస్మాత్తుగా అరటిచెట్లు నేలకూలి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు.



జలకాలాటలలో..







సూర్యుడు సుర్రుమంటున్నాడు. నీడకోసం జనం పరుగులు తీస్తున్నారు. చల్లటి నీళ్లలో సేదతీరేందుకు తహతహలాడుతున్నారు. స్విమ్మింగ్‌పూల్‌లకు డిమాండ్ పెరిగింది. దేవునికడప సమీపంలో ఉన్న బావిలోని నీటిలో ఇలా యువకులు కేరింతలు కొడుతూ ఎంజాయ్ చేశారు.

- ఫొటోలు : స్టాఫ్ ఫొటోగ్రాఫర్, కడప

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి

● ఆత్మహత్యా.. లేక హత్య అన్న కోణంలో దర్యాప్తు

కలకడ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఓ వృద్ధురాలు అనుమానాస్పద రీతిలో మృతి చెందినట్లు సీఐ గురునాథ్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ఆర్వింటదిన్నెకు చెందిన నాగసిద్దారెడ్డి భార్య ఆదెమ్మ ఇంటిలో ఒంటరిగా నివసిస్తుంటుంది. సోమవారం ఆమె ఇంటి నుంచి దుర్వాసన వస్తున్నట్లు ఇరుగుపొరుగు వారు గుర్తించి బెంగుళూరులో కాపురముంటున్న ఆమె కుమారుడు ద్వారకనాథ్ రెడ్డికి సమాచారం ఇచ్చారు. దాంతో హుటాహుటిన తరలివచ్చిన కుమారుడు తలుపు తెరచిచూడగా తల్లి మృతి చెందినట్లు తెలి సింది. దీంతో ఆయన పోలీసులను ఆశ్రయించాడు. ఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ ఆమె మెడపై ఉరేసుకున్నట్లు ఆనవాళ్లు ఉండడం గమనించారు. దుండగులు ఆదెమ్మకు ఉరి వేసి హత్య చేసి, మృతదేహాన్ని అనంతరం కింద ఉంచారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తునట్లు సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించనున్నట్లు సీఐ వివరించారు.





ఆదెమ్మ మృతదేహం, (ఇన్‌సెట్లో) ఆదెమ్మ (ఫైల్‌ఫొటో)

యువకుడిపై కత్తితో దాడి



గాయపడిన గోవింద్ చేతన్

రైల్వేకోడూరురూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పగడాలపల్లి నుంచి చిట్వేల్ రోడ్డులోకి వచ్చిన శ్రీరామనవమి ఊరేగింపులో ఇద్దరు యువకులు ఘర్షణ పడ్డారు. పోలీసుల వివరాల మేరకు... ఈ ఘర్షణలో గౌరీశంకర్, గోవింద్ చేతన్ అనే యువకుడిపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో చేతన్‌కు తల, వీపుపై గాయాలు కాగా స్థానికులు అతన్ని వెంటనే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు కోడూరు సీఐ హేమసుందర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం





దెబ్బతిన్న ఆటో, మృతి చెందిన కుళ్లాయప్ప

ములకలచెరువు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఆటోను టాటా ఏస్ వాహనం ఢీకొనడంతో సత్యసాయి జిల్లాకు చెందిన వృద్ధుడు దుర్మరణం పాలయ్యాడు. పోలీసుల కథనం మేరకు... సత్యసాయి జిల్లా ముదిగుబ్బకు చెందిన కుళ్లాయప్ప (60), నారాయణస్వామి పని నిమిత్తం ఆటోలో మదనపల్లెకు వెళుతుండగా ములకలచెరువు రైల్వేగేటు సమీపంలో వారు ప్రయాణిస్తున్న ఆటోను టాటా ఏస్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో కుళ్లాయప్ప మృతి చెందగా, నారాయణస్వామితో పాటు మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రులను మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ నరసింహుడు పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తిరుమలలో డ్రైవర్ల మధ్య ఘర్షణ

● చికిత్స పొందుతూ ఒకరు మృతి

తిరుమల, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): తిరుమలలో డ్రైవర్ల దాడిలో గాయపడిన ఓ జీపు డ్రైవర్ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. అన్నమయ్య జిల్లా కురబలకోటకు చెందిన వెంకటశివ తిరుమలలో ట్యాక్సీ డ్రైవర్‌గా ఉంటున్నాడు. ఈ నెల 12న పోలీస్ కాంప్లెక్స్‌కు సమీపంలోని రాంబగీచా బస్టాండు సమీపాన ఇతడు తన వాహనాన్ని నిలిపాడు. దీంతో పార్కింగ్ విషయంలో తిరుపతికి చెందిన మరో ముగ్గురు డ్రైవర్లు శివతో వాగ్వాదానికి దిగారు. మాటామాటా పెరిగి శివపై రాయితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన వెంకటశివను పోలీసులు తిరుమలలోని అశ్విని ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి పంపారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి చికిత్స పొందుతూ మృతిచెందాడు. మద్యం మత్తులోనే డ్రైవర్లు దాడి చేసినట్టు సమాచారం. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది. కాగా మృతి సమాచారాన్ని పోలీసులు గోప్యంగా ఉంచారు.

ఆటో బోల్తా - ఇరువురికి తీవ్ర గాయాలు

పీలేరురూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఆటో బోల్తాపడి ఇరువురు తీవ్రంగా గాయపడిన సంఘటన కేవీపల్లె మండలం నారమాకులపల్లె వద్ద చోటుచేసుకుంది. పీలేరు నుంచి దోసకాయల లోడుతో గర్నిమిట్టకు వెళ్తున్న ఆటో మార్గమధ్యంలోని వగళ్ల పంచాయతీ నారమాకులపల్లె వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ ప్రవీణ్, అతని తండ్రి మదనమోహన్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రేషన్ బియ్యం పంపిణీలో.... గోల్‌మాల్

- గోదాముల దగ్గర నుంచి డీలర్లకు చేరేవరకు అవకతవకలే..
- పైస్థాయి నుంచి కింద స్థాయి వరకు వాటాలే....
- భాగస్వాములుగా మారి.. పంచుకుతింటున్నారు
- పట్టించుకోని రెవెన్యూ ఉన్నతాధికారులు


ఎర్రగుంట్ల రేషన్ బియ్యం గోడౌన్‌లో తూకాలు వేస్తున్న దృశ్యం

పేదలకు అందజేయాల్సిన రేషన్ బియ్యం పంపిణీలో గోల్‌మాల్ జరుగుతోంది. గోడౌన్‌ల దగ్గర నుంచి డీలర్ల వరకు మోసాలకు పాల్పడుతున్నారు. అక్రమ మార్గంలో బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. తిలాపాపం తలాపిడికెడు అన్నట్లు.. పైస్థాయి అధికారుల నుంచి కింద స్థాయి వరకు భాగస్వాములుగా మారి పందికొక్కుల్లా పంచుకుతింటున్నారు.

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రతి నెల పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రాల్లోని గోడౌన్‌లకు చేరవేస్తారు. అయితే గోడౌలకు చేరుతున్న బియ్యం బస్తాల తూకాల్లో షార్టేజ్ వస్తోంది. ప్రతి బ్యాగ్‌లో రెండు నుంచి మూడు కేజీల బియ్యం తక్కువ వస్తోందన్నది డీలర్ల వాదన. వంద క్వింటాళ్లు పంపిణీ చేసే డీలర్‌కు తక్కువలో తక్కువ రెండు క్వింటాళ్లు షార్టేజి వస్తోందని వాపోతున్నారు. అయితే ఈ షార్టేజిని పూడ్చుకునేందుకు డీలర్లు అనేక అక్రమ మార్గాలు అనుసరిస్తున్నారు. వచ్చిన షార్టేజ్‌ని అధికారులు డీలర్ల నెత్తిపై రుద్దుతుండగా, వారు లబ్ధిదారులపై అనేక రూపాల్లో వేస్తున్నారు. తూకాల్లో మోసాలు, అసలు స్టాకే లేదంటూ బెదిరింపులు, లేదంటే తక్కువ ధర నగదు చెల్లించడం.. లాంటి అనేక మార్గాల్లో లబ్ధిదారుల నడ్డివిరుస్తున్నారు.

నేరుగా గోడౌన్‌కు...

జిల్లా కేంద్రం నుంచి ట్రక్కుల్లో నేరుగా గోదాములకు రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నారు. ట్రక్కుతో సహా అక్కడే కాటా వేసుకుని.. వాటిని అలాగే అన్‌లోడ్ చేసుకుంటున్నారు. ఇది జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రాలకు సరఫరా అవుతున్న ప్రతి గోదాముకు ఇలాగే జరుగుతోంది. షార్టేజి విషయం గోడౌన్ అధికారులకు తెలిసినా కిమ్మనకుండా అన్‌లోడ్ చేయించుకుంటున్నారు. అదేమంటే.. ఎప్పటి నుంచో ఇలాగే సాగుతోందని.. అందులో వీరికి కూడా వాటాలు ఉండడంతో ఈ అక్రమ వ్యవహారం ఇలాగే సాగుతోంది. ఇక్కడి గోదాముల్లో నుంచి వచ్చిన (షార్టేజితో) బస్తాలను వచ్చినట్లు అలాగే డీలర్లకు సరఫరా చేస్తున్నారు. వాళ్లు కూడా చేసేదిలేక తీసుకెళుతున్నారు. డీలర్లతోపాటు స్కూళ్లకు, అంగన్వాడీలకు, ఇతర ప్రభుత్వ సంస్థలకు ఇలాగే వెళుతున్నాయి. అయితే షార్టేజీ విషయాన్ని తెలుసుకున్న కొందరు డీలర్లు ఇటీవల తిరగబడ్డారు. తమకు నచ్చిన వేబ్రిడ్జిలో తూకాలు వేయాలంటూ పట్టుబట్టారు. ఈవిషయంలో ఓ రెవెన్యూ అధికారి జోక్యం చేసుకున్నప్పటికీ వాదోపవాదాలు, తర్జనభర్జనలు జరిగిన అనంతరం చేసేది లేక గౌడౌన్ అధికారులు అలాగే చేశారు.


గౌడౌన్ నుంచి ట్రక్కుకు లోడింగ్ చేస్తున్న దృశ్యం

పక్కదారి...

తూకాల్లో జరుగుతున్న మోసాల్లో మిగిలిన బియ్యం పక్కదారి పడుతున్నాయి. రెగ్యులర్ కస్టమర్లతో ఉన్న సంబంధాలతో గుట్టుచప్పుడు కాకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయి. ఆటోల్లో, మోటార్ సైకిళ్లలో ఒక చోటికి చేర్చి అక్కడి నుంచి బాడా బాబుల గూటికి చేరుతున్నాయి. ప్రతి నెలా ఎర్రగుంట్ల గోడౌన్‌కు 350 నుంచి 400మెట్రిక్ టన్నుల బియ్యం వస్తున్నాయి. ఎర్రగుంట్ల మండలంలో 30 షాపులు, వీరపునాయునిపల్లె మండలంలో 26షాపులు, కమలాపురం మండంలో 5షాపులున్నాయి. వీటన్నింటికి ఇక్కడి నుంచే బియ్యాన్ని లిఫ్టింగ్ చేస్తున్నారు.

మైనస్ కాటా...

గోడౌన్ నుంచి వచ్చే ఈ షార్టేజ్‌ని సరిచేసుకునే నిమిత్తం డీలర్లు కొంత మంది కాటాలో మోసాలు చేస్తున్నారు. ఎలక్ట్రానిక్ కాటా అయినప్పటికి, ఎవరికి అనుమానం రాకుండా పక్క మండలం నుంచి మెకానిక్‌ను పిలుపించుకుని అడ్జస్టమెంట్స్ చేయించుకుని ప్రజల నెత్తిన కుచ్చు టోపీపెడుతున్నారు. ప్రతి కార్డు దారునికి తూకాల్లో తక్కువ వస్తున్నట్లు వాపోతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే.. కొత్తగా రేషన్ డీలర్‌షిప్‌లు తీసుకున్న ఒకరిద్దరు అసలు రేషనే ఇవ్వం.. మీకు దిక్కున్న చోటు చెప్పుకోండని బెదిరిస్తున్నట్లు కార్డుదారులు వాపోతున్నారు. ఈవిషయాలన్నీ రెవెన్యూ అధికారులకు తెలిసినా.. డీలర్లతో తత్సంబంధాలున్న ఓ అధికారి అందరినీ మేనేజ్ చేస్తున్నట్లు విమర్శలున్నాయి.

ఈవిషయంపై గోడౌన్ డీటీ బాబా ఫక్రుద్దీన్‌ను వివరణ కోరగా... రేషన్ బియ్యం మూటల్లో తక్కువ తూకాలు రావడం నిజమే నన్నారు. అయితే ఈ నెల కొందరు డీలర్లు కోరిన మేరకు వారు కోరిన వేబ్రిడ్జిల్లోనే కాటాలు వేసి ఇచ్చాం.

కమలాపురంలో పోలీసుల తనిఖీలు


రైల్వేస్టేషన్‌లో తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

కమలాపురం రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో.. వాటిని అరికట్టడంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ పర్యవేక్షణలో కమలాపురంలో పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టినట్లు సీఐ షేక్ రోషన్ తెలిపారు. సోమవారం ఎస్ఐ విద్యాసాగర్ సిబ్బందితో కలిసి కమలా పురం టౌన్ చుట్టు పక్కల లాడ్జిలను, రైల్వేస్టేషన్లు, ఇతన అనుమానిత ప్రదే శాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు ఇళ్లను వదిలి వెళ్లే సమయంలో బంగారు నగలు, ఇతర విలువైన వస్తువులు ఉంచకుండా సురక్షితమైన ప్రాంతాల్లో ఉంచుకోవాలన్నారు. దూర ప్రాంతాలకు పోవాల్సి వస్తే స్థానికంగా పోలీసుస్టేషన్లలో సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరైనా అనుమానితులుగా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

పులివెందులలో హోటళ్లు, డాబాలలో..

పులివెందుల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని డాబాలు, రెస్టారెంట్లు, హోటళ్లలో పోలీసులు తనిఖీలు చేశారు. డీఎస్పీ మురళీనాయక్ ఆదేశాల మేరకు అర్బన్ సీఐ చాంద్‌బాష సిబ్బందితో కలిసి పట్టణంలో ఉన్న హోటళ్లు, డాబాలను, రెస్టారెంట్‌లను తనిఖీలు చేశారు. కొత్తవారు ఎవరైనా ఉన్నారా.. మద్యం సేవిస్తున్నారా అని ఆరాతీశారు. యజమానులతో మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారి సమచారం గానీ, అనుమా నాస్పదంగా ఎవరైన కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ భవన్ ఫర్నీచర్ కొనుగోలుకు రూ.25లక్షలు

- మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా హామీ


ప్రవంతిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

కడప మారుతీనగర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కడప నగరంలోని బీసీ భవన్‌కు అవసరమైన ఫర్నీచర్ కొనుగోలుకు రూ.25 లక్షలు తన కుమారుడు, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ నిధుల నుంచి మంజూరు చేయిస్తానని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ హామీ ఇచ్చారు. జిల్లాలో జన్మించిన బత్తల ప్రవంతి వైద్యురాలిగా అబుదాబీలో చేస్తున్న సేవలకు గాను ఇంటర్‌నేషనల్ ఉమెన్ సర్జన్ అవార్డు (ఉమెన్ సర్జన్ ఆఫ్ ది ఇయర్ -2024)తో పాటుగా ఇంటర్నేషనల్ రికగ్నిషన్ అవార్డు-2024, పొందడం అభినందనీయమన్నారు. ఇందుకు గాను ఏపీ బీసీ. సంక్షేమ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు బత్తల లింగమూర్తి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పాతరిమ్స్ వద్దగల బీసీ భవన్‌లో బత్తల ప్రవంతికి సత్కార కార్యక్రమం జరిగింది. సభకు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పుట్టా సుధాకర్ యాదవ్ హాజరై ఆమెకు సత్కారం చేశారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్‌యాదవ్ మాట్లాడుతూ కడప నగరంలో నూతనంగా నిర్మించిన బీసీ భవన్‌కు కావలసిన నూతన ఫర్నీచర్ కొనుగోలుకు వీలుగా తన కుమారుడు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ నిధుల నుంచి రూ.25 లక్షలు నిధులను అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, ప్రధానకార్యదర్శి త్రివిక్రమ్, ఉపాధ్యక్షుడు కల్యా సుధాకర్,బీసీ నాయకులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

మైదుకూరు రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మైదుకూరులోని సారధిస్టూడియో వీధిలో నల్లమేకల సునీత(40) అనే మహిళ సోమవారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సీఐ శ్రీహరి తెలిపిన సమాచారం మేరకు చాపాడు మండలం నక్కలదిన్నెకు చెందిన సునీతకు సుమారు 18 సంవత్సరాల క్రితం వివాహమైంది. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు సంతానం. ఇటీవల భర్త బతుకు దెరువు కోసం కువైత్‌కు వెళ్లాడు. సోమవారం ఉదయం సారధిస్టూడియో వీధిలో నివిస్తున్న తన తల్లి ఇంటికి వచ్చి.. ఆమె లేని సమయంలో చీరతో ఉరి వేసుకుంది. స్థానికులు విషయం తెలుసుకొని సునీతను ఆసుపత్రికి తీసుకెళ్లే సమయానికే ఆమె మరణించినట్లు సీఐ తెలిపారు. ఆమె మృతికి గల కారణాలు తెలియాల్సి వుంది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కడప క్రైం. ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కడప నగరం రిమ్స్ ఆసుపత్రి సమీపంలో గత నెల 27న విషద్రావణం తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. రిమ్స్ పోలీసుల వివరాల మేరకు.. వీఎన్‌పల్లె మండలం పాలగిరి గ్రామానికి చెందిన మల్లెంకొండ జగదీశ్ (42) కడప జడ్పీ ప్రాంగణంలోని అన్న క్యాంటీన్‌లో పనిచేస్తుండేవాడు. అప్పులు ఎక్కువ కావడంతో తీవ్ర మనస్థాపానికి గురై గత నెల 27న రిమ్స్ ఆసుపత్రి సమీపంలో విషద్రావణం తాగాడు. రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి.. మృతుడి భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఫెన్సింగ్ లేక కాల్వలో కారు బోల్తా



చెన్నూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బుడ్డాయపల్లె క్రాస్ రోడ్డు వద్ద సోమవారం కారు అదుపు తప్పి బోల్తా పడింది. ప్రొద్దుటూరు నుంచి ఏపీ 28 2747 అనే కారులో భార్యాభర్తలి రువురూ కడప వైపు వస్తూ అల్పాహారం చేసేందుకు ఆంజనేయ స్వామి గుడి వద్ద కారును మలుపు తిప్పుకునే సమయంలో అదుపు తప్పి కాల్వలో పడింది. దీంతో అక్కడే ఉన్న స్థానికులు వారిని రక్షించారు. కాగా ఈ విషయమై స్థానికులు హైవే అధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న ఈ కాల్వకు చిన్నపాటి రక్షణగోడ కానీ, రెయిలింగ్ కానీ లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు


గాయపడిన రామలక్ష్మణ్, సురేష్

చక్రాయపేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండవాండ్లపల్లె సమీపంలో రాయచోటి-వేంపల్లె ప్రధాన రహదారిలో సోమవారం రాత్రి బైకు అదుపు తప్పి కిందపడిన సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాయ్యాయి. స్థానికుల వివరాల మేరకు.. కొండవాండ్లపల్లె వద్ద గురుకుల పాఠశాల నుంచి గండి గోశాల వరకు వరి ధాన్యం కుప్పలు వేశారు. మారెళ్లమడకకు చెందిన రామలక్ష్మణ్, సురేష్‌లు బైకుపై వెళతుండగా.. ఎదురుగా లారీ రావడంతో లైటింగ్‌కు బైకు అదుపు తప్పి ధాన్యం కుప్పలపై ఎక్కడంతో అదుపు తప్పి కింద పడ్డారు. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి.

అప్పుల బాధతో డీలర్ ఆత్మహత్య


జగదీష్ (ఫైల్)

వీరపునాయునిపల్లె, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎన్.పాలగిరి గ్రామానికి చెందిన జగదీష్ (40) అనే డీలర్ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. పది రోజుల క్రితం అప్పుల బాధతో జగదీష్ విషద్రా వణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం కడప రిమ్స్‌లో చేర్చారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి.

'రాచమల్లు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రోడ్ల విస్తరణ ఆగదు'


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు , ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రొద్దుటూరులో రోడ్ల విస్తరణ ఆగదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ప్రొద్దుటూరులో రోడ్ల విస్తరణ ఎందుకు వద్దంటున్నావో తెలపాలన్నారు. రోడ్ల విస్తరణలో అన్ని కులాల వారివి పోతాయన్నారు. స్థలాలు పోయిన వారికి టీడీఆర్ బాండ్లు ఇస్తామన్నారు. పేదలైతే వారికి ప్రభుత్వ స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మిస్తామన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి కడప, పులివెందులలో రోడ్ల విస్తరణ చేపడితే నీవెందుకు ప్రొద్దుటూరులో రోడ్లవిస్తరణ వద్దంటున్నావన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో మేము కొర్రపాడు రోడ్డు విస్తరణ మొదలు పెడితే ఆనాడు నీవు అడ్డుకున్నావన్నారు. ఐదేళ్ల వైసీపీ హయాంలో ప్రొద్దుటూరులో రోడ్ల విస్తరణ చేపట్టకుండా కాంట్రాక్ట్ పనుల కోసం రోడ్ల మీద రోడ్లు వేసి నీవు నీ బావమరిది డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. మైదుకూరు రోడ్డు విస్తరణలో నాకు, నా కుమారుడు కొండారెడ్డికి డబ్బులు ఇచ్చారని రాచమల్లు ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. రాచమల్లుకు అలాంటి అలవాటు వుందన్నారు. ప్రొద్దుటూరులో త్వరలో రోడ్ల విస్తరణపై కలెక్టర్, మున్సిపల్, ఆర్‌డీ అధికారులను పిలిపించి ప్రజలను ఒప్పించి మాస్టర్‌ప్లాన్ రోడ్లు విస్తరించి తీరుతామన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, తలారి పుల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

పెనుగాలులకు నేలకొరిగిన అరటి


ఇప్పట్లలో పిడుగుపడడంతో చెట్టుకు వ్యాపించిన మంటలు

లింగాల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దకుడాల, మురారిచింతల, గుణకనపల్లె గ్రామాలలో సోమవారం సాయంత్రం వీచిన పెనుగాలులకు అరటి చెట్లు నేలకొరిగాయి. పెద్దకుడాల గ్రామానికి చెందిన పెద్దమల్లు రమణారెడ్డికి చెందిన 4వేల అరటి చెట్లు నేలకొరిగాయి. బోనాలలో పదును వర్షం కురవగా, పెద్దకు డాల, ఇప్పట్ల, లింగాల తదితర గ్రామాలలో ఓ మోస్తరు వర్షం కురిసింది. పెద్దకుడాలలో కొద్దిసేపు వడగండ్ల వర్షం కురి సింది. ఇప్పట్ల గ్రామంలో వరదరాజులరెడ్డి ఇంటి ఆవరణలో కొబ్బరి చెట్టుపై పిడుగుపడింది. చెట్టుపై మంటలు చెలరేగి పక్కనే ఉన్న అరటి తోటలో మంటలు వ్యాపించాయి. వెంటనే అప్రమత్తం అయిన వారు మంటలను ఆర్పివేశారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం



మైలవరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వేపరాల గ్రామానికి చెందిన మంగపట్నం పవన్ అనే ఇంటర్ విద్యార్థి 12వ తేదీ నుంచి కనపడటంలేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మైలవరం ఎస్ఐ శ్యాంసుందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. పవన్ జమ్మలమడుగులోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఇంటర్ చదువుతున్నాడు. 12వ తేదీ మధ్యాహ్నం కాలేజీలో ఫీజు కట్టి వస్తానని ఇంటి వద్ద చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. పలుచోట్ల వెతికినా కనపడకపోవడంతో మైలవరం పోలీసు స్టేషన్‌లో పవన్ తండ్రి లింగమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కలసపాడు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో షేక్ ఖాదర్ వలి (62) అక్కడికక్కడే మృతి చెందాడు. కలసపాడు మండలం ఎగువరామాపురం గ్రామానికి చెందిన ఖాదర్‌వలి సొంత పని మీద గిద్దలూరు వెళ్తుండగా మరో ద్విచక్ర వాహనం ఎదురుగా వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతదేహాన్ని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఎస్‌బీఐలో చోరీపై క్లూస్‌టీం పరిశీలన

చెన్నూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక భారతీయ స్టేట్ బ్యాంకులో చోరీకి పాల్పడి రూ.20వేలు నగదు దోచుకెళ్లిన విషయం విదితమే. ఆది వారం రాత్రి, సోమవారం ఉదయం కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చెన్నూరు సీఐ క్రిష్ణారెడ్డి, తాలుకా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ తులసి నాగ ప్రసాద్ ఆధ్వర్యంలో క్లూస్‌టీం విచారణ చేపట్టింది. బ్యాంకులో పరిశీలించ డంతో పాటు అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

డ్రైవర్లపై దాడి కేసులో పోలీసుల అదుపులో నలుగురు

పులివెందుల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): లారీ డ్రైవర్లపై దాడి చేసిన సంఘటనలో నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈనెల 10వ తేదీ తెల్లవారుజామున గేటు వసూలు చేసేందుకు వెళ్లిన నలుగురు వ్యక్తులు లారీ డ్రైవర్లను చితకబాదారు. దీంతో లారీడ్రైవర్లు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు దాడి చేసిన వారిని అరెస్టు చేయలేదంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లారీ డ్రైవర్లు, ఓనర్ల అసోసియేషన్ల ప్రతినిధులు పులివెందులకు వచ్చి డీఎస్పీ మురళినాయక్, సీఐలు చాంద్‌బాష, రమణలతో చర్చలు జరిపారు. దీనితో సోమవారం నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కానీ ఈ నలుగురు వ్యక్తులు దాడి చేశారా లేక మరే వ్యక్తుల ఎవరైనా ఉన్నారా అని పోలలీసులు విచారిస్తున్నారు. ఈ విషయాన్ని అర్బన్ సీఐ చాంద్‌బాషను ఆంధ్రజోయతి ప్రశ్నించింది. దీనితో ఆయన స్పందిస్తూ ఎవరు దాడి చేశారనే విషయాన్ని వారి పేర్లు ఐడెంటిఫై కాలేదని ఆయన వివరించారు.

రెండు రోజుల్లో వేతనాలు ఇస్తాం : డీఎల్పీఓ

వేంపల్లె, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వేంపల్లెలో ఈవో లేక పారిశుధ్యం, వాటర్ స్కీం సిబ్బందికి నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదు. దీనిపై పులివెందుల డీఎల్పీఓ భూమిరెడ్డి రమాదేవి ఒక నెల వేతనాన్ని రెండు రోజుల్లో అందిస్తామని తెలిపారు. వేంపల్లె పంచాయతీ కార్యాలయంలో సర్పంచు ఆర్.శ్రీను ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. మొదట అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. పంచాయతీ సిబ్బంది, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లును వెంటనే రద్దుచేయాలి

వేంపల్లె, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ బిల్లు ఆమోదానికి వ్యతిరేకంగా వేంపల్లిలో ముస్లిం మైనార్టీలు శాంతియుత నిరసన తెలిపారు. జాతీయ జండాలు చేతబట్టి ముస్లింలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడం తగదని కేంద్రంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వేంపల్లెలో సోమవారం గండిరోడ్డులో ఉన్న మర్కస్ మసీదు నుంచి నల్లబ్యాడ్జీలు ధరించి ముస్లిం మైనార్టీలు ర్యాలీ నిర్వహించి నిరసనను తెలిపారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ బాష, మాజీ కోఆప్షన్ సభ్యుడు సాదక్‌వల్లి, మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, మునీర్, కథా రచయిత వేంపల్లె షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

బస్‌షెల్టరు ఏర్పాటు చేయాలి

చెన్నూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన చెన్నూరులో బస్‌షెల్టరు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మిని చెన్నూరు ప్రజలు కోరారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం సర్పంచ్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభకు హాజరైన ప్రజలు ప్రధానంగా కొత్తరోడ్డులో బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు డీపీవో స్పందించి ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శికి తెలిపారు. కార్యక్రమం ఎంపీపీ చీర్లసురేశ్‌యాదవ్‌తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దాం


రైల్వేకోడూరు: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, ముక్కా


రాజంపేటలో అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పిస్తున్న కూటమి నాయకులు


అంబేడ్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పిస్తున్న మేడా విజయశేఖర్‌రెడ్డి


సంబేపల్లెలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

రైల్వేకోడూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దాం అని జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ ఇన్‌చార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలు దేశానికి మంచి సంకేతం ఇచ్చాయన్నారు. అలాగే బీజేపీ నాయకులు తోట శ్రీనివాసులు, జయప్రకాష్ నాయణవర్మ, సీపీఐ నాయకులు పండుగోల మణి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ చంద్రశేఖర్, కాంగ్రెస్ ఇన్‌చార్జ్ గోశాల దేవి, మాస్ అధ్యక్షుడు కొమరాల రాజశేఖర్, మాలమహానాడు అధ్యక్షుడు సురేష్, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తదితర పార్టీలకు చెందిన నాయకులు నివాళులర్పించారు. అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు.

అల్పాహారం పంపిణీ చేసిన పంతగాని

పారిశుధ్య కార్మికులకు సోమవారం టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్ అల్పాహారం పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యకర్త మందపాటి శంకరయ్య, టీడీపీ యువ నాయకులు కస్తూరి దినేష్, మల్లెం హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

రాజంపేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు, బీజేపీ కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్ నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్యనాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేస్‌నాయుడులు ఘనంగా నివాళులర్పించారు.

ఎమ్మెల్యే ఆకేపాటి ఆధ్వర్యంలో...

ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి తదితరులు ఘనంగా నివాళులర్పించారు. మాలమహానాడు, సీఐటీయూ ఆధ్వర్యంలో ఎన్జీవో హోంలో నివాళులర్పించారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి, లీగల్‌సెల్ అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీనారాయణ, జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల సంఘం అధ్యక్షుడు ఎస్వీ రమణ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

సామాజిక విప్లవ యోధుడు అంబేడ్కర్

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): సామాజిక విప్లవ యోధుడు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి కొనియాడారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా బుడుగుంటపల్లి గ్రామంలోని దళితవాడలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు పటాన్ మౌలా బుడుగుంటపల్లి సీనియర్ నాయకులు తిరుపతి శేఖర్, సిద్దేశ్వర తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

రాయచోటిటౌన్, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): భారతదేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.


అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

వైభవంగా సీతారాముల కల్యాణం


సీతారాముల కల్యాణోత్సవంలో మాంగల్యధారణను చూపుతున్న వేదపండితులు

రాజంపేట టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట పట్టణంలోని కొలిమివీధిలో సోమవారం కన్నులవిందుగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని చూసేందుకు పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

ఆదర్శ దంపతులు.. సీతారాములు


అన్నదానం చేస్తున్న డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): ఆదర్శ దంపతులు సీతారాములు అని రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి అన్నారు. శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సోమవారం ఆయన రాయచోటి పట్టణంలోని కొత్తపేట శివరామాలయంలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు రూరల్: మండలంలోని బుడుగుంటపల్లి పంచాయతీ అయ్యవారిపల్లి గ్రామంలో సీతారాముల కల్యాణం జరిగింది. సోమవారం వసంతాలు చివరి రోజు కావడంతో గ్రామంలో ఊరేగింపు అనంతరం వసంతోత్సవాలు ముగుస్తాయి. ఊరేగింపులో వివిధ రకాల జానపద కళాప్రదర్శనలు కనువిందు చేశాయి.


కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం


సీతారాముల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

చిట్వేలి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని రాజుకుంటలో శ్రీరామనవమి ముగింపు సందర్భంగా సోమవారం సీతారాముల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు.. సాయంత్రం గ్రామోత్సవం, వసంతోత్సవాలను నిర్వహించారు. మేళతాళాలు, డప్పువాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల మధ్య ఆనందోత్సాహాలతో గ్రామస్థులందరూ వసంతాలు పోసుకున్నారు. పురోహితులు సుబ్బుస్వామి, కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

నేటి నుంచి చాకిబండ ఉరుసు

చిన్నమండెం, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): మండలంలోని టీ.చాకిబండ గ్రామ పంచాయతీలోని చాకిబండ కస్పాలో శ్రీశ్రీ హజరత్ ఫకీర్‌షావలి బాబా దర్గాలో మంగళవారం నుంచి ఉరుసు కార్యక్రమం ప్రారంభమవుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం గంధంను బుధవారం ఉరుసు కార్యక్రమాటు ఉంటాయని, ఈ రెండు రోజుల పాటు రాత్రి 9 గంటల నుండి ఖవ్వాలి పోటీలు జరుగాయని, ఈ ఖవ్వాలికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఖవ్వాలి చెప్పేవారు వస్తున్నారని, ఈ కార్యక్రమానికి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పురుష కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరి: ఎస్ఐ

సిద్దవటం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరి అని ఎస్ఐ మహ్మద్‌రఫి అన్నారు. సోమవారం సిద్దవటం గ్రామ శివారులో ఎస్ఐ వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు, లైసెన్సు, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. హెల్మెంట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Kadapa-II Branch, I issue the following notice to general public. My Clients intends to grant loan to **Smt OBili govindugari Pushpanjali W/o O.G. Srinivasulu Reddy, resident of Chinna chowk Village, Kadapa City YSR Kadapa Dist A.P.,** by keeping the below mentioned property of him as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Vacant site situated in kadapa district at present Annamayya District Pullampet Sub District, Obulavaripalli Mandal, Obulavaripalli Village Panchayat, Obulavaripalli Village, 9th ward, Interior Area, Near Door No.9/98, chinna Orampadu Village Fileds, in Circer Punji D.No.532/3 to an extent of 484 Sq.Yards and bounded as follows.
East: Chowdavaram Gangi Reddy Stand,
West: Raja Bata (Panchayat Road), **North:** O.G Anil Kumar's Land
South: O.G. Ramasubba reddy's House and O.G. Ramesh reddy, Thallapaka Ramulamma's sites

SHAIK KHAJA MOHIDDIN
Advocate, Kadapa

గడ్డివామి దగ్ధం

నందలూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాటూరు ఎస్టీ కాలనీలో గడ్డివామి దగ్ధమైన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గడ్డివామి దగ్ధమవడాన్ని గమనించిన యజమాని రమణయ్య వెంటనే రాజంపేట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. సుమారు రూ.10 వేల విలువ చేసే గడ్డి కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మృతదేహానికి నివాళి


నివాళులర్పిస్తున్న సుగవాసి ప్రసాద్‌బాబు

చిన్నమండెం, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): మండలంలోని టీ.చాకిబండ గ్రామం కురవపల్లెలో తెలుగుదేశం నాయకుడు గౌని తిమ్మయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలక మండలి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట టీడీపీ నాయకలు, కార్యకర్తలు వెళ్లి నివాళులు అర్పించారు.

అక్రమ మద్యం పట్టివేత

● వ్యక్తి అరెస్ట్


మద్యం స్వాధీనం చేసుకుని వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

సిద్దవటం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జ్యోతి గ్రామంలో 32 అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని ఎస్ఐ మహ్మద్‌రఫి తెలిపారు. మద్యం బాటిళ్ల విలువ రూ.3200 అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం విక్రయించినా, అసంఘిక కార్యక్రమాలకు పాల్పడినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, ఠాణే బేలాపూర్ రోడ్,మహాపే,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం వేయు తేది: 24.04.2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ డోర్‌నం.1-5-164, 1వ అంతస్తు, బర్మాస్ట్రీట్,మదనపల్లి,అన్నమయ్య జిల్లా-517325

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
PUNGAPJ2410250002	S SHANAJ	PUNGAPJ2410210006	PATAN ATHAULLA KHAN
KALIKPJ2410240001	NADIMICHERLA HARI	KALIKPJ2410190002	NADIMICHERLA HARI
PILERPJ2410220002	BONGA PALLAVI	KALIKPJ2410160002	D REDDY MANI
PUNGAPJ2410210002	M MURALI	BKOTHPJ2410100001	B JABEEN TAJ
PUNGAPJ2410210007	N NAGARAJU		

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ B.DATTA PRAVEEN ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.
తేది: 14.04.2025 — సం/- అధీకృత అధికారి
స్థలం : మదనపల్లి — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వేలం వేయు తేది: 24.04.2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ డోర్‌నం.2-164, 1వ అంతస్తు, చిట్వేల్ రోడ్,చలపతి కాంప్లెక్స్,రాజంపేట,అన్నమయ్య జిల్లా-516115

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
NDLURPJ2407150002	PAGADALA RATHANAMMA		

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ K.SURESH BABU ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.
తేది: 14.04.2025 — సం/- అధీకృత అధికారి
స్థలం : రాజంపేట — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మంత్రిపై ఆరోపణలు అవాస్తవం: టీడీపీ


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

గాలివీడు, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే రమేశ్‌కుమార్‌రెడ్డి చేసిన ఆరోపణలన్నీ అవాస్తమని రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి చింతమరెడ్డి వెంకటశివారెడ్డి, రాంమోహన్‌నాయుడు, బసయ్య, టీడీపీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పక్కీరారెడ్డిగారిపల్లెలోని కుమార్‌రెడ్డి గృహంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రమేశ్‌కుమార్‌రెడ్డికి నాలుగు సార్లు టికెట్ ఇచ్చిందని, కానీ ఆయన గెలవలేకపోయాడని సమర్థుడు అయిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి ఈ సారి అసెంబ్లీ టికెట్ కేటాయించిందని, తద్వారా ఆయన ఎన్నికల్లో ఎగలుపొంది మంత్రి అయ్యారన్నారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణను రమేశ్‌కుమార్‌రెడ్డి జీర్ణించుకోలేకనే మంత్రిపైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భద్రప్పనాయుడు, టీడీపీ నాయకులు రాంమోహన్‌నాయుడు, వెంకట్రమణారెడ్డి, బసయ్య, ధర్మారెడ్డి, అంజి, లోకేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రామానాయుడు గారూ.. ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి?

● కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్

రాయచోటిటౌన్, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): 'నిమ్మల రామా నాయుడు గారూ... రాష్ట్రంలో ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి... అన్నమయ్య జిల్లాలో వరదలకు కొట్టుకుపోయిన ప్రాజెక్టుల నిర్మాణం ఎప్పుడో చెబుతారా' అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ ప్రశ్నించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నిమ్మల రామానాయుడు ప్రాజెక్టుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్‌అలీ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు దర్బార్‌బాషా, ఖదీర్, చెన్నక్రిష్ణ, పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్, చీఫ్ సెక్రటరీ అమీర్‌బాషా, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, విజయ, చాన్‌బాషా బషీర్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ వయస్సు 62కు పెంచాలి

● పార్ట్‌టైం టీచర్ల సంఘం నాయకులు


ఉపాధ్యాయ సంఘ నాయకులకు వినతిపత్రం సమర్పించిన పార్ట్‌టైం టీచర్ల అసోసియేషన్ నేతలు

సిద్దవటం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జిల్లా పరిసత్ హైస్కూల్లో నిధులు నిర్వహిస్తున్న డ్రాయింగ్, క్రాఫ్ట్, పీఈటీ, సంగీతం మరి కొన్ని విభాగాల్లో పార్ట్‌టైం టీచ్‌లుగా పనిచేస్తున్న పదవి విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచేందుకు కృషి చేయాలని పార్ట్‌టైం టీచర్ల సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్ట్‌టైం టీచర్ల సంఘం అధ్యక్షులు హాజీమలంగ్ మండల కేంద్రమైన సిద్దవటంలో సోమవారం మాట్లాడుతూపార్ట్‌టైం టీచర్ల పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచేందుకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్‌రెడ్డిని కలిసి కడపలో వినతిపత్రం సమర్పించామని ఆయన సానుకూలంగా స్పందించి మీ సమస్య పరిష్కారం కృషి చేస్తానని విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పార్ట్‌టైం టీచర్ల నుంచి ఒకేషనల్ టీచర్లుగా మార్చేందుకు కృషి చేస్తానని, పదవి విరమణ వయస్సు పెంచేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.

అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాలు దూరం


రైల్వేకోడూరు: అగ్నిప్రమాదాలపై వివరిస్తున్న అధికారి విజయ్‌కుమార్

రాయచోటి(కలెక్టరేట్), ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి):అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాలు దూరమని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు అన్నారు. సోమవారం రాయచోటి అగ్నిమాపక కేంద్రంలో జిల్లా అగ్నిమాపక అధికారి ఆధ్వర్యంలో పేరేడ్ నిర్వహించారు. ఈ సంవత్సరంలో అ మరులైన అగ్నిమాపక సిబ్బందికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అగ్ని ప్రమాదాల నివారణ గురించి తెలిపే కరపత్రాలను, పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జరిగిన తర్వాత నివారణ చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక శాఖ వారు బహిరంగ ప్రదేశాల్లో స్కూల్, హాస్పిటల్స్ షాపింగ్ మాల్స్, అపార్ట్‌మెంట్, స్లమ్ ఏరియాస్, ఇండస్ట్రీస్‌లో అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి వెంకట్రామిరెడ్డి, రాయచోటి అగ్నిమాపక కేంద్రాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

ముందు జాగ్రత్తలతోనే అగ్నిప్రమాదాల నివారణ

రైల్వేకోడూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ముందు జాగ్రత్తలతోనే అగ్నిప్రమాదాలను నివారించవచ్చని రైల్వేకోడూరు అగ్నిమాపక కేంద్రం అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం రైల్వేకోడూరు అగ్నిమాపక కేంద్రంలో వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లోని వస్తువులను అల్మారాలోని సెల్పులలో సక్రమంగా ఉంచాలన్నారు. ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

చిన్న పిల్లలకు అగ్ని పెట్టెలు, లైటర్లు, టపాకాయలు ఇతర మండే పదార్థాలు అందుబాటులో ఉంచరాదన్నారు. కాల్చిన సిగిరెట్లు, బీడీలు, అగ్గిపుల్లలు ఆర్పి పారవేయాలన్నారు. ఐఎస్ఐ ఎలక్ట్రికల్ వైరింగ్ పరికరాలనే ఉపయోగించాలన్నారు. పాడైన వైర్లను ఉపయోగించరాదన్నారు. ఈ నెల 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. సిల్వర్‌బెల్ స్కూలు అధినేత ఎంవీ కుమార్, ప్రభుత్వ వైద్యులు రమేష్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ రవీంద్ర పేర్కొన్నా రు. అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్కిరెడ్డిపల్లె సబ్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర అంబేడ్కర్ చిత్రటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయని, పొలాల గట్టున, వంటగ్యాస్, విద్యుత్‌పైన అవగాహన కలిగి ఉండాలన్నారు.

అగ్ని ప్రమాదంపై జాగ్రత్తలు వహించాలి


వారోత్సవాలను ప్రారంభించిన ఆర్టీసీ డీఎం రమణయ్య

రాజంపేట టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక అధికారి కె.మాబుసుభాన్ తెలిపారు. సోమవారం పట్టణంలోని అగ్నిమాపక కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్టీసీ డీఎం రమణయ్య హాజరై అండేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చిత్రజ్యోతి
SINCE 1965

భావోద్వేగాలు నిండిన చిత్రం



- ప్రదీప్ చిలుకూరి

'రాజా చెయ్యివేస్తే' ఫేమ్ ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. కల్యాణ్ రామ్ కథానాయకుడిగా నటించారు. ఎన్టీఆర్ ఆర్ట్ బేనర్‌పై అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈనెల 18న సినిమా విడుదలవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు దర్శకుడు ప్రదీప్ చిలుకూరి. "కల్యాణ్‌రామ్‌తో ఓ మాస్ సినిమా చేద్దామని ఆలోచిస్తున్న సమయంలో ఓ ఆసక్తికరమైన ఐడియా పుట్టింది. వెంటనే ఆ లైన్‌ను కల్యాణ్‌రామ్‌కు చెబితే, ఆయనకు నచ్చింది. కానీ, అందులో తల్లి పాత్రలో విజయశాంతి నటిస్తేనే ముందుకు వెళ్దామని చెప్పారు. విజయశాంతికి కూడా తన పాత్ర నచ్చడంతో అంగీకరించారు. ఈ సినిమాలో క్లైమాక్స్ కీలకం. ఓ తల్లి కోసం తనయుడు ఏం చేసినా తక్కువే అని చూపించే పతాక సన్నివేశాలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. 'అమిగో', 'డెవిల్' లాంటి ప్రయోగాత్మక చిత్రాలు చేసిన తర్వాత కల్యాణ్‌రామ్ చేసిన పూర్తి స్థాయి యాక్షన్ చిత్రమిది. భావోద్వేగాలు, అద్భుతమైన పోరాట ఘట్టాలు గల ఈ సినిమా మాస్ ఆడియెన్స్‌తో పాటు కుటుంబ ప్రేక్షకులకూ నచ్చుతుంది. కల్యాణ్‌రామ్, విజయశాంతి మధ్య వచ్చే సన్నివేశాలు, సంభాషణలు, సంగీతం ఈ సినిమాకు ప్రధానాకర్షణ. తప్పకుండా విజయం సాధిస్తుంది" అని చెప్పారు.

సరికొత్త అనుభూతినిస్తుంది



- సంపత్‌నంది

దర్శకుడు సంపత్‌నంది దర్శకత్వ పర్యవేక్షణలో తెరకెక్కిన చిత్రం 'ఓదెల 2'. 2022లో విడుదలై ఘన విజయం సాధించిన 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి ఇది సీక్వెల్. ఈ చిత్రానికి సంపత్ నంది కథను అందించి సమర్పకుడిగా వ్యవహరించారు. అశోక్ తేజ దర్శకత్వంలో మధు నిర్మించారు. ఈ నెల 17న సినిమా విడుదలవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు సంపత్‌నంది. "ఈ సినిమా మొదటి భాగం తీస్తున్నప్పుడు పార్ట్ 2 గురించి ఆలోచించలేదు. కానీ చివరలో లీడ్ అయితే ఇచ్చాం. మొదటి భాగంలో హెబ్బా క్యారెక్టర్ సినిమాకే ప్లస్ అయ్యింది. అందుకే ఇందులో దుష్టశక్తితో పోరాడేందుకు ఓ బలమైన ఫిమేల్ క్యారెక్టర్ ఉంటే బాగుంటుందనిపించి తమన్నా పాత్రను సృష్టించాం. ఓ ఆత్మకు, సూపర్ నేచురల్ పవర్స్‌కు మధ్య జరిగే ఆసక్తికరమైన పోరు ఈ సినిమా కథాంశం. ప్రేక్షకులకు సరికొత్త విజువల్ అనుభూతిని పంచుతుంది. ఈ కథను రాసేందుకు చాలా పరిశోధన చేశాం. శివశక్తి, నాగసాధువులుగా మారతారని, శివాలయాలను శుద్ధి చేస్తారని.. ఇలా ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. ఆ క్రమంలోనే ఈ సినిమాలో శక్తిమంతమైన నాగసాధు పాత్ర తయారైంది. తమన్నా ఇందులో తన లుక్ కోసం చాలా శ్రమించారు. సినిమాలో గ్రాఫిక్స్ పార్ట్ అధికంగా ఉంటుంది. ఆ విజువల్ ఎఫెక్ట్స్ ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచుతాయి. దర్శకుడు అశోక్ ప్రతిభావంతుడు. ఆయన మేకింగ్ అదిరిపోతుంది" అని చెప్పారు.

మరోసారి గెలిపిస్తారనే నమ్మకం ఉంది



నాని

నాని కథానాయకుడిగా 'హిట్' చిత్రాల ఫేమ్ శైలేష్ కొలను తెరకెక్కించిన చిత్రం 'హిట్ 3'. శ్రీనిధి శెట్టి కథానాయిక. వాల్‌పోస్టర్ సినిమా పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మే ఒకటిన చిత్రం విడుదలవుతోంది. ఇటీవలే విడుదలైన టీజర్, పాటలు సినిమాపై అంచనాలను తారస్థాయికి తీసుకెళ్లాయి. సోమవారం చిత్రట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాని మాట్లాడుతూ "ఈ మధ్య వస్తున్న సినిమాల ట్రైలర్‌లు ఆ సినిమాల విడుదలకు ఒక రోజో.. రెండు రోజుల ముందో వస్తున్నాయి. కానీ, ఒకప్పుడు ట్రైలర్‌లు సినిమా విడుదలకు 20 రోజుల ముందే విడుదల అయ్యేవి. అందుకే ఆ పాత రోజుల్ని గుర్తుచేయాలనే ట్రైలర్‌ను ముందుగానే విడుదల చేశాం. తెలుగు ప్రేక్షకులకు పరిచయం లేని ఓ సరికొత్త జానర్‌లో చేసిన చిత్రమిది. కొత్తగా ప్రయత్నించిన ప్రతీసారి ప్రేక్షకులు గెలిపించారు. మే ఒకటిన మరోసారి గెలిపిస్తారనే నమ్మకం ఉంది. నేను యాక్షన్ సినిమాలు చేయాలని కోరుకునే వాళ్లంతా ఆ రోజు థియేటర్లకు వచ్చేయండి. నేను లవ్‌స్టోరీలు, ఫీల్ గుడ్, కామెడీ, కుటుంబ చిత్రాలు చేయాలనుకునే వారు ఆ రోజు కాస్త జాగ్రత్తగా ఉండండి. సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది. బలమైన భావోద్వేగాలతో నిండిన యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులకు పూనకాలు తెప్పిస్తాయి" అని చెప్పారు. "సినిమా యూనిక్‌గా ఉంటుంది. నాని నటన ఈ సినిమాను మరో లెవెల్‌కు తీసుకెళ్తుంది. ప్రతీ సన్నివేశం విజిల్స్ కొట్టేలా ఉంటుంది. 'అర్జున్ సర్కార్' ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతాడు" అని దర్శకుడు శైలేష్ కొలను చెప్పారు.

విజువల్ వండర్



'అమరన్'తో సూపర్‌హిట్ అందుకున్న తమిళ నటుడు శివకార్తీకేయన్ నటిస్తున్న చిత్రం 'మదరాసి'. ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో శ్రీలక్ష్మి మూవీస్ నిర్మిస్తోంది. రుక్మిణీ వసంత్ కథానాయిక. విద్యుత్ జామ్వాల్, బిజు మీనన్, షబీర్, విక్రాంత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా, ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. సెప్టెంబరు 5న చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. విజువల్ వండర్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రాఫర్: సుదీప్ ఎలామోన్, సంగీతం: దేవిశ్రీ ప్రసాద్.

పారితోషికాల్లో వ్యత్యాసం ఎందుకు?



ఇండస్ట్రీలో హీరో, హీరోయిన్ ఒకేలా కష్టపడుతున్నప్పుడు పారితోషికాల్లో వ్యత్యాసం ఎందుకని నటి సమంత ప్రశ్నించారు. కథానాయికలు ఈ విషయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని అన్నారు. సినీ పరిశ్రమలో నెలకొన్న ఈ అసమానతలపై సమంత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'హీరో, హీరోయిన్ సమాన ప్రాతినిధ్యం ఉన్న పాత్రల్లో నటించినప్పటికీ పారితోషికం విషయంలో మాత్రం వ్యత్యాసం ఉంటోంది. పరిశ్రమలో నన్ను ఇబ్బందిపెట్టే విషయాల్లో ఇదొకటి. దీనిలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నా. గత పరిస్థితులను నేను మార్చలేను. మార్పు నాతోనే మొదలవ్వాలని నా సంస్థలో ఇలాంటి వ్యత్యాసం రాకుండా చూసుకుంటున్నాను' అని చెప్పారు.

తమిళ భాషకు డిజిటల్ మెమోరియల్



ప్రపంచ ప్రాచీన భాషగా గుర్తింపు పొందిన తమిళానికి మరింత గుర్తింపు తెచ్చేలా 'డిజిటల్ మెమోరియల్'ని రూపొందించనున్నట్టు సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహ్మాన్ వెల్లడించారు. తమిళ నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన సందేశాన్ని వెల్లడిస్తూ, 'ప్రపంచ స్థాయి భాషలలో పరిణామం చెందుతూ అత్యంత శక్తిమంతమైన భాషగా తమిళం గుర్తింపు పొందింది. తమిళ భాషను ప్రపంచవ్యాప్తం చేయడంలో తమిళ సంఘాల కృషి ముఖ్యమైనది. భాషను బలోపేతం చేయడంతో పాటు సవరణలు చేయడం ద్వారా దానిని సుసంపన్నం చేయడంలో ముఖ్యమైన పాత్రను పోషించాయి. వినూత్నమైన, అర్థవంతమైన మార్గాల్లో తమిళ భాషను తరువాతి తరానికి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మనకుంది. తమిళ సాహిత్యం, సంస్కృతులను డిజిటలీకరణ చేసేందుకు, తమిళ భాషకు మరింత గౌరవం కల్పించేలా తమిళ సాహిత్యాన్ని వివిధ రూపాల్లో ప్రదర్శించేందుకు ఏఆర్ఆర్ ఇమ్మర్సివ్ ఎంటర్‌టైన్మెంట్ (ఏఆర్ఆర్ స్టూడియో) కృషి చేస్తుంది. తమిళ గౌరవాన్ని డిజిటల్ రెండరింగ్‌గా తయారు చేసేపనిలో నిమగ్నమై ఉంది. ఇది తమిళ భాష భవిష్యత్‌కు ఒక గర్వకారణంగా నిలుస్తుందని భావిస్తున్నాం' అని రెహ్మాన్ పేర్కొన్నారు.

చెన్నై (ఆంధ్రజ్యోతి)

జాట్ దర్శకుడికి తమిళుల హెచ్చరిక



బాలీవుడ్ హీరో సన్నీ డియోల్ హీరోగా తెలుగు దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. ఇటీవలె విడుదలైన ఈ చిత్రాన్ని బహిష్కరించాలని కోరుతూ సోషల్ మీడియా 'ఎక్స్'లో 'బాయ్‌కాట్ మూవీ' హ్యాష్ ట్యాగ్ వైరల్ అవుతోంది. ఎల్‌టీటీఈని ఒక ఉగ్రవాద సంస్థగా ఈ సినిమాలో చిత్రీకరించారంటూ కొందరు తమిళులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులో అడుగుపెడితే దర్శకుడు గోపీచంద్ మలినేనికి తగిన బుద్ధి చెబుతామంటూ పోస్టులు పెడుతున్నారు. ఈ సినిమాలో ఎల్‌టీటీఈ పేరు ప్రస్తావించనప్పటికీ ఆ మార్క్ చూపుతూ సినిమా తీశారని కొందరు తమిళులు ఆరోపిస్తున్నారు.

బాలీవుడ్ చిత్రంలో పృథ్వీరాజ్



'ఎల్-2:ఎంపురాన్' చిత్రంతో దర్శకుడిగా విజయం సాధించారు మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్. ఇప్పుడు బాలీవుడ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారికంగా ప్రకటించారు. మేఘనా గుల్జార్ నిర్మించనున్న 'దైరా' అనే మూవీలో పృథ్వీరాజ్ శక్తిమంతమైన పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనాకపూర్‌ని ఎంపిక చేశారు. ఈ సినిమా గురించి పృథ్వీరాజ్ మీడియాతో మాట్లాడుతూ 'స్క్రిప్ట్ వినగానే ఆసక్తిగా అనిపించింది. ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే పాత్ర నాది. నేను ఇండస్ట్రీకి వచ్చి 25 ఏళ్లు అయిన సందర్భంగా ఈ సినిమాలో నటిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రాజెక్టుపై కరీనా కూడా ఆనందం వ్యక్తం చేశారు' అని చెప్పారు.

ఏదో జరిగినే యెద లోపలా..



రాహుల్ విజయ్, నేహా పాండే జంటగా అశోక్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఖేల్ ఖతమ్ దర్వాజ బంద్'. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై అర్జున్ దాస్యన్ నిర్మించారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా నుంచి 'ఏదో ఏదో.' అనే పాటను చిత్రబృందం సోమవారం విడుదల చేసింది. పూర్ణాచారి సాహిత్యానికి సురేశ్ బొబ్బిలి సంగీతం సమకూర్చారు. కార్తీక్, హరిణి ఆలపించారు. 'ఏదో ఏదో ఏదో జరిగెనే యెద లోపలా, ఏవో ఏవో కలలు విరిసినే, నిన్నా మొన్నా లేదే..' అంటూ ఆకట్టుకునేలా సాగతుందీ పాట.

వేశ్య పాత్ర... రీ ఎంట్రీ!



శివాజీ, నవదీప్, బిందు మాధవి ప్రధాన పాత్రల్లో మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'దండోరా'. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై 'కలర్‌ఫొటో', 'బెదురులంక 2012' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన రవీంద్ర బెనర్జీ ముప్పానేని ఈ చిత్రానికి నిర్మాత. ఈ చిత్రం రెండో షెడ్యూల్ శరవేగంగా సాగుతోంది. 25 రోజులపాటు కొనసాగే చిత్రీకరణలో నటి బిందు మాధవి భాగమయ్యారు. చాలా కాలం తర్వాత బిందు మాధవి ఈ సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ఆమె వేశ్య పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

బావిలో పడ్డ చుక్కల జింక

● కాపాడిన అటవీశాఖ అధికారులు



జింకను కాపాడిన అటవీశాఖ అధికారులు

మదనపల్లెటౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): దారి తప్పి గ్రామంలోకి వచ్చిన ఓ చుక్కల జింక ప్రమాదవశాత్తూ పాడుబడిన బావిలో పడిపోయింది. సోమవారం ఉదయం మదనపల్లె మండలం వేంపల్లె గ్రామం శివారులోని అడవిలో నుంచి ఓ చుక్కల జింక గ్రామంలోకి వచ్చింది. ప్రమాదవశాత్తు పాడుబడిన బావిలో పడిపోయింది. గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో డీఆర్‌వో మదనమోహన్, సిబ్బందితో వేంపల్లెకు చేరుకున్నారు. తాడు సాయంతో బావిలోకి దిగి జింకకు ఎలాంటి గాయాలు కాకుండా పైకి తీయించారు. డీఆర్‌వో మాట్లాడుతూ 2-3 ఏళ్ల మధ్య వయసున్న చుక్కల జింకలు వేంపల్లె అడవిలో ఉన్నాయన్నారు. రక్షించిన జింకను అడవిలో వదిలినట్లు డీఆర్‌వో తెలిపారు. ఈ కార్యక్రమంలో చీకిలబైలు బీట్ ఆఫీసర్ ఉమాదేవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

వైభవంగా నరసింహస్వామి కల్యాణం



ప్రత్యేక అలంకరణలో నరసింహ స్వామి

గుర్రంకొండ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): స్వాతి నక్షత్రం సందర్భంగా సోమవారం ఉదయం తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అర్చన, పంచామృతాభిషేకం చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు గోపాల్‌భట్టర్, కృష్ణరాజు, కృష్ణప్రసాద్, అనిల్, గోకుల్, వెంకీ, వరద, ఆలయ సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో అరటి నేలపాలు



ఓబులవారిపల్లె, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అకస్మాత్తుగా ఆదివారం రాత్రి వీచిన గాలులకు అరటిపంట నేలపాలు కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పెద్ద ఓరంపాడు, గాదెల, బొమ్మవరం, బి.కమ్మపల్లె తదితర గ్రామాల్లో రాత్రి 8 గంటల సమయంలో ఉన్నట్టుండి వీచిన గాలులకు అకస్మాత్తుగా అరటిచెట్లు నేలకూలి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు.



జలకాలాటలలో..







సూర్యుడు సుర్రుమంటున్నాడు. నీడకోసం జనం పరుగులు తీస్తున్నారు. చల్లటి నీళ్లలో సేదతీరేందుకు తహతహలాడుతున్నారు. స్విమ్మింగ్‌పూల్‌లకు డిమాండ్ పెరిగింది. దేవునికడప సమీపంలో ఉన్న బావిలోని నీటిలో ఇలా యువకులు కేరింతలు కొడుతూ ఎంజాయ్ చేశారు.

- ఫొటోలు : స్టాఫ్ ఫొటోగ్రాఫర్, కడప

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి

● ఆత్మహత్యా.. లేక హత్య అన్న కోణంలో దర్యాప్తు





ఆదెమ్మ మృతదేహం, (ఇన్‌సెట్లో) ఆదెమ్మ (ఫైల్‌ఫొటో)

కలకడ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఓ వృద్ధురాలు అనుమానాస్పద రీతిలో మృతి చెందినట్లు సీఐ గురునాథ్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ఆర్వింటదిన్నెకు చెందిన నాగసిద్దారెడ్డి భార్య ఆదెమ్మ ఇంటిలో ఒంటరిగా నివసిస్తుంటుంది. సోమవారం ఆమె ఇంటి నుంచి దుర్వాసన వస్తున్నట్లు ఇరుగుపొరుగు వారు గుర్తించి బెంగుళూరులో కాపురముంటున్న ఆమె కుమారుడు ద్వారకనాథ్ రెడ్డికి సమాచారం ఇచ్చారు. దాంతో హుటా హుటిన తరలివచ్చిన కుమారుడు తలుపు తెరచిచూడగా తల్లి మృతి చెందినట్లు తెలి సింది. దీంతో ఆయన పోలీసులను ఆశ్రయిం చాడు. ఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ ఆమె మెడపై ఉరేసుకున్నట్లు ఆనవాళ్లు ఉండడం గమనించారు. దుండగులు ఆదెమ్మకు ఉరి వేసి హత్య చేసి, మృతదేహాన్ని అనంతరం కింద ఉంచారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తునట్లు సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసు పత్రికి తరలించనున్నట్లు సీఐ వివరించారు.

యువకుడిపై కత్తితో దాడి



గాయపడిన గోవింద్ చేతన్

రైల్వేకోడూరురూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పగడాలపల్లి నుంచి చిట్వేల్ రోడ్డులోకి వచ్చిన శ్రీరామనవమి ఊరేగింపులో ఇద్దరు యువకులు ఘర్షణ పడ్డారు. పోలీసుల వివరాల మేరకు... ఈ ఘర్షణలో గౌరీశంకర్, గోవింద్ చేతన్ అనే యువకుడిపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో చేతన్‌కు తల, వీపుపై గాయాలు కాగా స్థానికులు అతన్ని వెంటనే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు కోడూరు సీఐ హేమసుందర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం





దెబ్బతిన్న ఆటో, మృతి చెందిన కుళ్లాయప్ప

ములకలచెరువు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఆటోను టాటా ఏస్ వాహనం ఢీకొనడంతో సత్యసాయి జిల్లాకు చెందిన వృద్ధుడు దుర్మరణం పాలయ్యాడు. పోలీసుల కథనం మేరకు... సత్యసాయి జిల్లా ముదిగుబ్బకు చెందిన కుళ్లాయప్ప (60), నారాయణస్వామి పని నిమిత్తం ఆటోలో మదనపల్లెకు వెళుతుండగా ములకలచెరువు రైల్వేగేటు సమీపంలో వారు ప్రయాణిస్తున్న ఆటోను టాటా ఏస్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో కుళ్లాయప్ప మృతి చెందగా, నారాయణస్వామితో పాటు మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రులను మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ నరసింహుడు పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తిరుమలలో డ్రైవర్ల మధ్య ఘర్షణ

● చికిత్స పొందుతూ ఒకరు మృతి

తిరుమల, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): తిరుమలలో డ్రైవర్ల దాడిలో గాయపడిన ఓ జీపు డ్రైవర్ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. అన్నమయ్య జిల్లా కురబలకోటకు చెందిన వెంకటశివ తిరుమలలో ట్యాక్సీ డ్రైవర్‌గా ఉంటున్నాడు. ఈ నెల 12న పోలీస్ కాంప్లెక్స్‌కు సమీపంలోని రాంబగీచా బస్టాండు సమీపాన ఇతడు తన వాహనాన్ని నిలిపాడు. దీంతో పార్కింగ్ విషయంలో తిరుపతికి చెందిన మరో ముగ్గురు డ్రైవర్లు శివతో వాగ్వాదానికి దిగారు. మాటామాటా పెరిగి శివపై రాయితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన వెంకటశివను పోలీ సులు తిరుమలలోని అశ్విని ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి పంపారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి చికిత్స పొందుతూ మృతిచెందాడు. మద్యం మత్తులోనే డ్రైవర్లు దాడి చేసినట్లు సమాచారం. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. కాగా మృతి సమాచారాన్ని పోలీసులు గోప్యంగా ఉంచారు.

ఆటో బోల్తా - ఇరువురికి తీవ్ర గాయాలు

పీలేరురూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఆటో బోల్తాపడి ఇరువురు తీవ్రంగా గాయపడిన సంఘటన కేవీపల్లె మండలం నారమాకులపల్లె వద్ద చోటుచేసుకుంది. పీలేరు నుంచి దోసకాయల లోడుతో గుర్రంకొండకు వెళ్తున్న ఆటో మార్గమధ్యంలోని వగళ్ల పంచాయతీ నారమాకులపల్లె వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ ప్రవీణ్, అతని తండ్రి మదనమోహన్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రేషన్ బియ్యం పంపిణీలో.... గోల్‌మాల్

- గోదాముల దగ్గర నుంచి డీలర్లకు చేరేవరకు అవకతవకలే..
- పైస్థాయి నుంచి కింద స్థాయి వరకు వాటాలే....
- భాగస్వాములుగా మారి.. పంచుకుతింటున్నారు
- పట్టించుకోని రెవెన్యూ ఉన్నతాధికారులు

పేదలకు అందజేయాల్సిన రేషన్ బియ్యం పంపిణీలో గోల్‌మాల్ జరుగుతోంది. గోడౌన్‌ల దగ్గర నుంచి డీలర్ల వరకు మోసాలకు పాల్పడుతున్నారు. అక్రమ మార్గంలో బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. తిలాపాపం తలాపిడికెడు అన్నట్లు.. పైస్థాయి అధికారుల నుంచి కింద స్థాయి వరకు భాగస్వాములుగా మారి పందికొక్కుల్లా పంచుకుతింటున్నారు.


ఎర్రగుంట్ల రేషన్ బియ్యం గోడౌన్‌లో తూకాలు వేస్తున్న దృశ్యం

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రతి నెల పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రాల్లోని గోడౌన్‌లకు చేరవేస్తారు. అయితే గోడౌలకు చేరుతున్న బియ్యం బస్తాల తూకాల్లో షార్టేజ్ వస్తోంది. ప్రతి బ్యాగ్‌లో రెండు నుంచి మూడు కేజీల బియ్యం తక్కువ వస్తోందన్నది డీలర్ల వాదన. వంద క్వింటాళ్లు పంపిణీ చేసే డీలర్‌కు తక్కువలో తక్కువ రెండు క్వింటాళ్లు షార్టేజి వస్తోందని వాపోతున్నారు. అయితే ఈ షార్టేజిని పూడ్చుకునేందుకు డీలర్లు అనేక అక్రమ మార్గాలు అనుసరిస్తున్నారు. వచ్చిన షార్టేజ్‌ని అధికారులు డీలర్ల నెత్తిపై రుద్దుతుండగా, వారు లబ్ధిదారులపై అనేక రూపాల్లో వేస్తున్నారు. తూకాల్లో మోసాలు, అసలు స్టాకే లేదంటూ బెదిరింపులు, లేదంటే తక్కువ ధర నగదు చెల్లించడం.. లాంటి అనేక మార్గాల్లో లబ్ధిదారుల నడ్డివిరుస్తున్నారు.

నేరుగా గోడౌన్‌కు...

జిల్లా కేంద్రం నుంచి ట్రక్కుల్లో నేరుగా గోదాములకు రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నారు. ట్రక్కుతో సహా అక్కడే కాటా వేసుకుని.. వాటిని అలాగే అన్‌లోడ్ చేసుకుంటున్నారు. ఇది జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రాలకు సరఫరా అవుతున్న ప్రతి గోదాముకు ఇలాగే జరుగుతోంది. షార్టేజి విషయం గోడౌన్ అధికారులకు తెలిసినా కిమ్మనకుండా అన్‌లోడ్ చేయించుకుంటున్నారు. అదేమంటే.. ఎప్పటి నుంచో ఇలాగే సాగుతోందని.. అందులో వీరికి కూడా వాటాలు ఉండడంతో ఈ అక్రమ వ్యవహారం ఇలాగే సాగుతోంది. ఇక్కడి గోదాముల్లో నుంచి వచ్చిన (షార్టేజితో) బస్తాలను వచ్చినట్లు అలాగే డీలర్లకు సరఫరా చేస్తున్నారు. వాళ్లు కూడా చేసేదిలేక తీసుకెళుతున్నారు. డీలర్లతోపాటు స్కూళ్లకు, అంగన్వాడీలకు, ఇతర ప్రభుత్వ సంస్థలకు ఇలాగే వెళుతున్నాయి. అయితే షార్టేజీ విషయాన్ని తెలుసుకున్న కొందరు డీలర్లు ఇటీవల తిరగబడ్డారు. తమకు నచ్చిన వేబ్రిడ్జిలో తూకాలు వేయాలంటూ పట్టుబట్టారు. ఈవిషయంలో ఓ రెవెన్యూ అధికారి జోక్యం చేసుకున్నప్పటికీ వాదోపవాదాలు, తర్జనభర్జనలు జరిగిన అనంతరం చేసేది లేక గౌడౌన్ అధికారులు అలాగే చేశారు.


గౌడౌన్ నుంచి ట్రక్కుకు లోడింగ్ చేస్తున్న దృశ్యం

పక్కదారి...

తూకాల్లో జరుగుతున్న మోసాల్లో మిగిలిన బియ్యం పక్కదారి పడుతున్నాయి. రెగ్యులర్ కస్టమర్లతో ఉన్న సంబంధాలతో గుట్టుచప్పుడు కాకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయి. ఆటోల్లో, మోటార్ సైకిళ్లలో ఒక చోటికి చేర్చి అక్కడి నుంచి బాడా బాబుల గూటికి చేరుతున్నాయి. ప్రతి నెలా ఎర్రగుంట్ల గోడౌన్‌కు 350 నుంచి 400మెట్రిక్ టన్నుల బియ్యం వస్తున్నాయి. ఎర్రగుంట్ల మండలంలో 30 షాపులు, వీరపునాయునిపల్లె మండలంలో 26షాపులు, కమలాపురం మండంలో 5షాపులున్నాయి. వీటన్నింటికి ఇక్కడి నుంచే బియ్యాన్ని లిఫ్టింగ్ చేస్తున్నారు.

మైనస్ కాటా...

గోడౌన్ నుంచి వచ్చే ఈ షార్టేజ్‌ని సరిచేసుకునే నిమిత్తం డీలర్లు కొంత మంది కాటాలో మోసాలు చేస్తున్నారు. ఎలక్ట్రానిక్ కాటా అయినప్పటికి, ఎవరికి అనుమానం రాకుండా పక్క మండలం నుంచి మెకానిక్‌ను పిలుపించుకుని అడ్జస్ట్‌మెంట్స్ చేయించుకుని ప్రజల నెత్తిన కుచ్చు టోపీపెడుతున్నారు. ప్రతి కార్డు దారునికి తూకాల్లో తక్కువ వస్తున్నట్లు వాపోతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే.. కొత్తగా రేషన్ డీలర్‌షిప్‌లు తీసుకున్న ఒకరిద్దరు అసలు రేషనే ఇవ్వం.. మీకు దిక్కున్న చోటు చెప్పుకోండని బెదిరిస్తున్నట్లు కార్డుదారులు వాపోతున్నారు. ఈవిషయాలన్నీ రెవెన్యూ అధికారులకు తెలిసినా.. డీలర్లతో తత్సంబంధాలున్న ఓ అధికారి అందరినీ మేనేజ్ చేస్తున్నట్లు విమర్శలున్నాయి.

ఈవిషయంపై గోడౌన్ డీటీ బాబా ఫక్రుద్దీన్‌ను వివరణ కోరగా... రేషన్ బియ్యం మూటల్లో తక్కువ తూకాలు రావడం నిజమే నన్నారు. అయితే ఈ నెల కొందరు డీలర్లు కోరిన మేరకు వారు కోరిన వేబ్రిడ్జిల్లోనే కాటాలు వేసి ఇచ్చాం.

కమలాపురంలో పోలీసుల తనిఖీలు


రైల్వేస్టేషన్‌లో తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

కమలాపురం రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో.. వాటిని అరికట్టడంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ పర్యవేక్షణలో కమలాపురంలో పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టినట్లు సీఐ షేక్ రోషన్ తెలిపారు. సోమవారం ఎస్ఐ విద్యాసాగర్ సిబ్బందితో కలిసి కమలా పురం టౌన్ చుట్టు పక్కల లాడ్జిలను, రైల్వేస్టేషన్లు, ఇతన అనుమానిత ప్రదే శాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు ఇళ్లను వదిలి వెళ్లే సమయంలో బంగారు నగలు, ఇతర విలువైన వస్తువులు ఉంచకుండా సురక్షితమైన ప్రాంతాల్లో ఉంచుకోవాలన్నారు. దూర ప్రాంతాలకు పోవాల్సి వస్తే స్థానికంగా పోలీసుస్టేషన్లలో సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరైనా అనుమానితులుగా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

పులివెందులలో హోటళ్లు, డాబాలలో..

పులివెందుల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని డాబాలు, రెస్టారెంట్లు, హోటళ్లలో పోలీసులు తనిఖీలు చేశారు. డీఎస్పీ మురళీనాయక్ ఆదేశాల మేరకు అర్బన్ సీఐ చాంద్‌బాష సిబ్బందితో కలిసి పట్టణంలో ఉన్న హోటళ్లు, డాబాలను, రెస్టారెంట్‌లను తనిఖీలు చేశారు. కొత్తవారు ఎవరైనా ఉన్నారా.. మద్యం సేవిస్తున్నారా అని ఆరాతీశారు. యజమానులతో మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారి సమాచారం గానీ, అనుమానాస్పదంగా ఎవరైన కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ భవన్ ఫర్నీచర్ కొనుగోలుకు రూ.25లక్షలు

- మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా హామీ



స్రవంతిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

కడప మారుతీనగర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కడప నగరంలోని బీసీ భవన్‌కు అవసరమైన ఫర్నీచర్ కొనుగోలుకు రూ.25 లక్షలు తన కుమారుడు, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ నిధుల నుంచి మంజూరు చేయిస్తానని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ హామీ ఇచ్చారు. జిల్లాలో జన్మించిన బత్తల స్రవంతి వైద్యురాలిగా అబుదాబీలో చేస్తున్న సేవలకు గాను ఇంటర్‌నేషనల్ ఉమెన్ సర్జన్ అవార్డు (ఉమెన్ సర్జన్ ఆఫ్ ది ఇయర్ -2024)తో పాటుగా ఇంటర్నేషనల్ రికగ్నిషన్ అవార్డు-2024, పొందడం అభినందనీయమన్నారు. ఇందుకు గాను ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు బత్తల లింగమూర్తి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పాతరిమ్స్ వద్దగల బీసీ భవన్‌లో బత్తల స్రవంతికి సత్కార కార్యక్రమం జరిగింది. సభకు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పుట్టా సుధాకర్ యాదవ్ హాజరై ఆమెకు సత్కారం చేశారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్‌యాదవ్ మాట్లాడుతూ కడప నగరంలో నూతనంగా నిర్మించిన బీసీ భవన్‌కు కావలసిన నూతన ఫర్నీచర్ కొనుగోలుకు వీలుగా తన కుమారుడు ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్ నిధుల నుంచి రూ.25 లక్షలు నిధులను అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, ప్రధానకార్యదర్శి త్రివిక్రమ్, ఉపాధ్యక్షుడు కల్యా సుధాకర్,బీసీ నాయకులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

మైదుకూరు రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మైదుకూరులోని సారధిస్టూడియో వీధిలో నల్లమేకల సునీత(40) అనే మహిళ సోమవారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సీఐ శ్రీహరి తెలిపిన సమాచారం మేరకు చాపాడు మండలం నక్కలదిన్నెకు చెందిన సునీతకు సుమారు 18 సంవత్సరాల క్రితం వివాహైంది. అమెకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు సంతానం. ఇటీవల భర్త బతుకు దెరువు కోసం కువైత్‌కు వెళ్లాడు. సోమవారం ఉదయం సారధిస్టూడియో వీధిలో నిశిస్తున్న తన తల్లి ఇంటికి వచ్చి.. ఆమె లేని సమయంలో చీరతో ఉరి వేసుకుంది. స్థానికులు విషయం తెలుసుకొని సునీతను ఆసుపత్రికి తీసుకెళ్లే సమయానికే ఆమె మరణించినట్లు సీఐ తెలిపారు. ఆమె మృతికి గల కారణాలు తెలియాల్సి వుంది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కడప క్రైం. ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కడప నగరం రిమ్స్ ఆసుపత్రి సమీపంలో గత నెల 27న విషద్రావణం తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. రిమ్స్ పోలీసుల వివరాల మేరకు.. వీఎన్‌పల్లె మండలం పాలగిరి గ్రామానికి చెందిన మల్లెంకొండ జగదీశ్ (42) కడప జడ్పీ ప్రాంగణంలోని అన్న క్యాంటిన్‌లో పనిచేస్తుండేవాడు. అప్పులు ఎక్కువ కావడంతో తీవ్ర మనస్థాపానికి గురై గత నెల 27న రిమ్స్ ఆసుపత్రి సమీపంలో విషద్రావణం తాగాడు. రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి.. మృతుడి భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఫెన్సింగ్ లేక కాల్వలో కారు బోల్తా



చెన్నూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బుడ్డాయపల్లె క్రాస్ రోడ్డు వద్ద సోమవారం కారు అదుపు తప్పి బోల్తా పడింది. ప్రొద్దుటూరు నుంచి ఏపీ 28 2747 అనే కారులో భార్యాభర్తలి రువురూ కడప వైపు వస్తూ అల్పాహారం చేసేందుకు ఆంజనేయ స్వామి గుడి వద్ద కారును మలుపు తిప్పుకునే సమయంలో అదుపు తప్పి కాల్వలో పడింది. దీంతో అక్కడే ఉన్న స్థానికులు వారిని రక్షించారు. కాగా ఈ విషయమై స్థానికులు హైవే అధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న ఈ కాల్వకు చిన్నపాటి రక్షణగోడ కానీ, రెయిలింగ్ కానీ లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు


గాయపడిన రామలక్ష్మణ్, సురేశ్

చక్రాయపేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండవాండ్లపల్లె సమీపంలో రాయచోటి-వేంపల్లె ప్రధాన రహదారిలో సోమవారం రాత్రి బైకు అదుపు తప్పి కిందపడిన సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాయ్యాయి. స్థానికుల వివరాల మేరకు.. కొండవాండ్లపల్లె వద్ద గురుకుల పాఠశాల నుంచి గండి గోశాల వరకు వరి ధాన్యం కుప్పలు వేశారు. మారెళ్లమడకకు చెందిన రామలక్ష్మణ్, సురేష్‌లు బైకుపై వెళుతుండగా.. ఎదురుగా లారీ రావడంతో లైటింగ్‌కు బైకు అదుపు తప్పి ధాన్యం కుప్పలపై ఎక్కడంతో అదుపు తప్పి కింద పడ్డారు. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి.

అప్పుల బాధతో డీలర్ ఆత్మహత్య


జగదీష్ (ఫైల్)

వీరపునాయునిపల్లె, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎన్.పాలగిరి గ్రామానికి చెందిన జగదీష్ (40) అనే డీలర్ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. పది రోజుల క్రితం అప్పుల బాధతో జగదీష్ విషద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం కడప రిమ్స్‌లో చేర్చారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబంలో విషాధ చాయలు అలుముకున్నాయి.

'రాచమల్లు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రోడ్ల విస్తరణ ఆగదు'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు , ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రొద్దుటూరులో రోడ్ల విస్తరణ ఆగదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ప్రొద్దుటూరులో రోడ్ల విస్తరణ ఎందుకు వద్దంటున్నావో తెలపాలన్నారు. రోడ్ల విస్తరణలో అన్ని కులాల వారివి పోతాయన్నారు. స్థలాలు పోయిన వారికి టీడీఆర్ బాండ్లు ఇస్తామన్నారు. పేదలైతే వారికి ప్రభుత్వ స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మిస్తామన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి కడప, పులివెందులలో రోడ్ల విస్తరణ చేపడితే నీవెందుకు ప్రొద్దుటూరులో రోడ్లవిస్తరణ వద్దంటున్నావన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో మేము కొర్రపాడు రోడ్డు విస్తరణ మొదలు పెడితే ఆనాడు నీవు అడ్డుకున్నావన్నారు. ఐదేళ్ల వైసీపీ హయాంలో ప్రొద్దుటూరులో రోడ్ల విస్తరణ చేపట్టకుండా కాంట్రాక్ట్ పనుల కోసం రోడ్ల మీద రోడ్లు వేసి నీవు నీ బావమరిది డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. మైదుకూరు రోడ్డు విస్తరణలో నాకు, నా కుమారుడు కొండారెడ్డికి డబ్బులు ఇచ్చారని రాచమల్లు ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. రాచమల్లుకు అలాంటి అలవాటు వుందన్నారు. ప్రొద్దుటూరులో త్వరలో రోడ్ల విస్తరణపై కలెక్టర్, మున్సిపల్, ఆర్‌డీ అధికారులను పిలిపించి ప్రజలను ఒప్పించి మాస్టర్‌ప్లాన్ రోడ్లు విస్తరించి తీరుతామన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిల్లర్లు వద్ది బాలుడు, తలారి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పెనుగాలులకు నేలకొరిగిన అరటి


ఇప్పట్లలో పిడుగుపడడంతో చెట్టుకు వ్యాపించిన మంటలు

లింగాల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దకుడాల, మురారిచింతల, గుణకనపల్లె గ్రామాలలో సోమవారం సాయంత్రం వీచిన పెనుగాలులకు అరటి చెట్లు నేలకొరిగాయి. పెద్దకుడాల గ్రామానికి చెందిన పెద్దమల్లు రమణారెడ్డికి చెందిన 4వేల అరటి చెట్లు నేలకొరిగాయి. బోనాలలో పదును వర్షం కురవగా, పెద్దకు డాల, ఇప్పట్ల, లింగాల తదితర గ్రామాలలో ఓ మోస్తరు వర్షం కురిసింది. పెద్దకుడాలలో కొద్దిసేపు వడగండ్ల వర్షం కురి సింది. ఇప్పట్ల గ్రామంలో వరదరాజులరెడ్డి ఇంటి ఆవరణలో కొబ్బరి చెట్టుపై పిడుగుపడింది. చెట్టుపై మంటలు చెలరేగి పక్కనే ఉన్న అరటి తోటలో మంటలు వ్యాపించాయి. వెంటనే అప్రమత్తం అయిన వారు మంటలను ఆర్పివేశారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం



మైలవరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వేపరాల గ్రామానికి చెందిన మంగపట్నం పవన్ అనే ఇంటర్ విద్యార్థి 12వ తేదీ నుంచి కనపడటంలేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మైలవరం ఎస్ఐ శ్యాంసుందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. పవన్ జమ్మలమడుగులోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఇంటర్ చదువుతున్నాడు. 12వ తేదీ మధ్యాహ్నం కాలేజీలో ఫీజు కట్టి వస్తానని ఇంటి వద్ద చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. పలుచోట్ల వెతికినా కనపడకపోవడంతో మైలవరం పోలీసు స్టేషన్‌లో పవన్ తండ్రి లింగమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కలసపాడు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో షేక్ ఖాదర్ వలి (62) అక్కడికక్కడే మృతి చెందాడు. కలసపాడు మండలం ఎగువరామాపురం గ్రామానికి చెందిన ఖాదర్‌వలి సొంత పని మీద గిద్దలూరు వెళ్తుండగా మరో ద్విచక్ర వాహనం ఎదురుగా వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతదేహాన్ని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఎస్‌బీఐలో చోరీపై క్లూస్‌టీం పరిశీలన

చెన్నూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక భారతీయ స్టేట్ బ్యాంకులో చోరీకి పాల్పడి రూ.20వేలు నగదు దోచుకెళ్లిన విషయం విదితమే. ఆది వారం రాత్రి, సోమవారం ఉదయం కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చెన్నూరు సీఐ క్రిష్ణారెడ్డి, తాలుకా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ తులసి నాగ ప్రసాద్ ఆధ్వర్యంలో క్లూస్‌టీం విచారణ చేపట్టింది. బ్యాంకులో పరిశీలించ డంతో పాటు అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

డ్రైవర్లపై దాడి కేసులో పోలీసుల అదుపులో నలుగురు

పులివెందుల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): లారీ డ్రైవర్లపై దాడి చేసిన సంఘటనలో నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈనెల 10వ తేదీ తెల్లవారుజామున గేటు వసూలు చేసేందుకు వెళ్లిన నలుగురు వ్యక్తులు లారీ డ్రైవర్లను చితకబాదారు. దీంతో లారీడ్రైవర్లు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు దాడి చేసిన వారిని అరెస్టు చేయలేదంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లారీ డ్రైవర్లు, ఓనర్ల అసోసియేషన్ల ప్రతినిధులు పులివెందులకు వచ్చి డీఎస్పీ మురళినాయక్, సీఐలు చాంద్‌బాష, రమణలతో చర్చలు జరిపారు. దీనితో సోమవారం నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కానీ ఈ నలుగురు వ్యక్తులు దాడి చేశారా లేక మరే వ్యక్తుల ఎవరైనా ఉన్నారా అని పోలలీసులు విచారిస్తున్నారు. ఈ విషయాన్ని అర్బన్ సీఐ చాంద్‌బాషను ఆంధ్రజోయతి ప్రశ్నించింది. దీనితో ఆయన స్పందిస్తూ ఎవరు దాడి చేశారనే విషయాన్ని వారి పేర్లు ఐడెంటిఫై కాలేదని ఆయన వివరించారు.

రెండు రోజుల్లో వేతనాలు ఇస్తాం : డీఎల్పీఓ

వేంపల్లె, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వేంపల్లెలో ఈవో లేక పారిశుధ్యం, వాటర్ స్కీం సిబ్బందికి నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదు. దీనిపై పులివెందుల డీఎల్పీఓ భూమిరెడ్డి రమాదేవి ఒక నెల వేతనాన్ని రెండు రోజుల్లో అందిస్తామని తెలిపారు. వేంపల్లె పంచాయతీ కార్యాలయంలో సర్పంచు ఆర్.శ్రీను ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. మొదట అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. పంచాయతీ సిబ్బంది, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లును వెంటనే రద్దుచేయాలి

వేంపల్లె, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ బిల్లు ఆమోదానికి వ్యతిరేకంగా వేంపల్లిలో ముస్లిం మైనార్టీలు శాంతియుత నిరసన తెలిపారు. జాతీయ జండాలు చేతబట్టి ముస్లింలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడం తగదని కేంద్రంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వేంపల్లెలో సోమవారం గండిరోడ్డులో ఉన్న మర్కస్ మసీదు నుంచి నల్లబ్యాడ్జీలు ధరించి ముస్లిం మైనార్టీలు ర్యాలీ నిర్వహించి నిరసనను తెలిపారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ బాష, మాజీ కోఆప్షన్ సభ్యుడు సాదక్‌వల్లి, మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, మునీర్, కథా రచయిత వేంపల్లె షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

బస్‌షెల్టరు ఏర్పాటు చేయాలి

చెన్నూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన చెన్నూరులో బస్‌షెల్టరు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మిని చెన్నూరు ప్రజలు కోరారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం సర్పంచ్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభకు హాజరైన ప్రజలు ప్రధానంగా కొత్తరోడ్డులో బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు డీపీవో స్పందించి ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శికి తెలిపారు. కార్యక్రమం ఎంపీపీ చీర్లసురేశ్‌యాదవ్‌తదితరులు పాల్గొన్నారు.

17న వెల్లాల దేవస్థానం భూముల కౌలుకు వేలం

రాజుపాలెం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధిగాంచిన వెల్లాల పుణ్యక్షేత్రంలోని చెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వరస్వామి ఆలయ భూముల కౌలుకు సంబంధించి ఈనెల 17వ తేదీ బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి కేవీ రమణ తెలిపారు. హిందూ దేవదాయ, ధర్మదాయ శాఖ కొత్త నిబంధనల మేరకు ఈ వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం రాజోలి గ్రామ పొలాల్లో 12 ఎకరాలు, జమ్మలమడుగు మండలం ఎస్.ఉప్పలపాడు గ్రామ పొలంలో 2.8 ఎకరాలు, పెద్దముడియం మండలం మేడిదిన్నె గ్రామ పొలాల్లో 5.27 ఎకరాలు, వెల్లాల గ్రామ పొలంలో 60.23 ఎకరాల భూమిని మూడేళ్లపాటు కౌలుకు ఇస్తామన్నారు. ప్రతి పాటదారుడు ఆధార్ జిరాక్స్‌తో పాటు ఐదువేల ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలన్నారు. అదేరోజు స్వామివారికి భక్తులు సమర్పించిన పెసరబేడలతో కూడిన బియ్యం, బెల్లం, శెనగలు తదితర వాటికి కూడా వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి వెయ్యి రూపాయల ధరావత్తు చెల్లించాలన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

● మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశ యాల సాధనకు కృషి చేద్దామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పిలుపునిచ్చారు. సోమవారం అంబేడ్కర్ 134వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండు వద్ద, గొల్లపల్లె రింగ్‌రోడ్డు వద్ద అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాలమహానాడు అధ్యక్షుడు యమలాసుదర్శనం, గుండామనోహర్, మున్సి పల్ కౌన్సిలర్ ప్రసాద్, టీడీపీ నాయకులు ఎస్ఆర్ షంషీర్, బాలుస్వామి తదితరులు పాల్గొన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో బ్రిడ్జి ఇండియా సొసైటీ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులు ఎం. కృష్ణయ్య, పి.పుణ్యవతి, ఎస్.సోగరాబీ, ఎం.అన్వర్ బాషాను సన్మానించారు. జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రిడ్జి ఇండియా సొసైటీ అధ్యక్షుడు కె.రాజేంద్రన్, ప్రధాన కార్యదర్శి వి.మునివెంకటప్ప, కోశాధికారి ఏవీ రమణ, సభ్యులు సుధాకర్, బీసీ రెడ్డి, ఎర్రయ్య, జడ్పీ హెచ్ఎం సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండు అంబేడ్కర్ సర్కిల్ వద్ద బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం చేశారు. బీవైఎస్ నాయకులు శ్రీనివాసులు, శశి కుమార్, జిలాని, వినయ్ ద్వారక, మురళి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లి: ప్రజాసేవా సంస్థ అధ్యక్షుడు సహదేవ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటాన్ని అట్టహాసంగా ఊరేగించారు. అనంతరం బస్టాండులోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, తహసీల్దార్ అమరనాథ్ పాల్గొన్నారు.

బి.కొత్తకోట : జ్యోతి సర్కిల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్, భారతీయ అంబేడ్కర్ సేన నాయకులు వేర్వేరుగా నివాళులు అర్పించారు. సీపీఐ నేత మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీరంగి పంచాయతీ మొరవపల్లెలో కేక్‌కట్ చేశారు. ఎంఈవో రెడ్డిశేఖర్, ప్రభుత్వాసుపత్రిలో డా.ఆరీఫ్ నివాళులర్పించారు.

మదనపల్లె అర్బన్: పట్టణంలోని గొల్లపల్లెలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువత అధ్యక్షుడు కొండపల్లె ఆనంద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నిగార్‌సుల్తానా, సీనియర్ కాంగ్రెస్ నేత సింగంరామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. మదనపల్లె మున్సిపాలిటీలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, మున్సిపల్‌చైర్మన్ మనూజ, వైస్‌చైర్మన్ జింకా వెంకటా చలపతి, కమిషనర్ ప్రమీల అంబేడ్కర్ నివాళులర్పించారు. సాయంత్రం బాస్ వ్యవస్థాపకుడు పీటీఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ శోభా యాత్ర నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల నాయకులు కార్యకర్తలను నివాళులర్పించారు

ములకలచెరువు: ములకలచెరువులో సోమవారం తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి అంబేడ్కర్ విగ్రహం వద్ద పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. అలాగే టీఎస్ఎన్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టా దొరస్వామినాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధా వేర్వేరుగా నివాళులర్పించారు

పీలేరు: పీలేరు, కేవీపల్లె మండలాల్లో ప్రజా, దళిత, విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు, ప్రభుత్వ అధికారులు నివాళులు అర్పించారు. పీలేరు పంచాయతీ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కేవీపల్లె మండలం గర్నిమిట్టలో ప్రజాసంఘాల నేతలు చాందినీ బండి కట్టి ఊరేగించారు. వేర్వేరుగా జరిగిన ఈ వేడుకల్లో పీలేరు ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి, తహసీల్దారు భీమేశ్వర రావు, ఎంపీడీవో శివశంకర్‌తదితరులు పాల్గొన్నారు

రామసముద్రం : మండల కేంద్రంలో. మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే కు మారుడు జునైద్ , మండల టీడీపీ అధ్యక్షుడు విజయకుమార్‌గౌడు, మండల మాలమహానాడు అ ధ్యక్షుడు కృష్ణప్ప, దళితసంఘ అధ్యక్షుడు జయ రాజ్, మాజీ జడ్జి టీసీ శివశంకర్, మాలమహానాడు రాయలసీమ జోన్ నాయకులు యమల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమండ్యం: మండల అధికారులు, ప్రజా నాయ కులు, బాస్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో పెద్ద మండ్యంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. కేక్‌కట్ చేసి ప్రజల కు పంచిపెట్టారు. చలివేంద్రం ప్రారంభించారు. అన్నదానం చేశారు. బాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్, బీజేపీ నాయకుడు పాలపోగు నరసింహులు, మండల బీజేపీ అధ్యక్షు డు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం: స్థానిక పాత బస్టాండ్ సర్కిల్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. నిరుపేదలకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. చింతపర్తిలో దళిత సంఘాలు, గ్రామ ప్రజలు, యువత నివాళులర్పించారు.

కలకడ: వివిధ సంఘాల ఆధ్వర్యంలో కలకడలో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దళితనాయకులు పాలకుంట నరసింహులు, రెడ్డెప్ప, నటరాజు, ఆంజినేయులు పాల్గొన్నారు.

కురబలకోట: మండలంలోని అంగళ్ళు టీడీపీ కార్యాలయంలో రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్రయాదవ్ ఆధ్వర్యంలో, పంచాయతీ కార్యాలయం పక్కన దళిత సంఘాలు, మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు, సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెట్టు ఉపసర్పంచ్ బొగ్గు భాస్కర్, పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రం : మండలంలోని ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మల్లెల సచివాలయంలో స్థానిక సర్పంచ్ శ్రీకంఠరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రమీలా, స్థానిక నాయకులు కుందిలి వెంకటరెడ్డి, మునిరెడ్డి, మల్లెల రవి, నెలవంక హరి, నరసింహులు, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు

గుర్రంకొండ :మండలంలోని టి.రాచపల్లెలో, గుర్రంకొండ ఎంపీడీవో కార్యాలయంలో చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్‌బాబు, నరసింహులు, నాగరాజు, రెడ్డెప్ప, రెడ్డిఆంజినేయులు, ప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

కలికిరి : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో, అధికారులు, అన్ని వర్గాల నాయకులు, ప్రజలు నివాళులర్పించారు.

తంబళ్లపల్లె మండల కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి వేటా మల్లికార్జున తదితరులుపాల్గొన్నారు.



మదనపల్లి టౌన్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, మాలమహానాడు నాయకులు



మొరవపల్లెలో కేక్‌కట్‌చేసి అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



మదనపల్లె అర్బన్: నివాళులర్పిస్తున్న కొండపల్లె ఆనంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నిగార్ సుల్తానా



మదనపల్లెలో అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని అన్నదానం చేస్తున్న బీవైఎస్ అధ్యక్షుడు పునీత్



తంబళ్లపల్లె: హరిత సర్కిల్‌లో అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



టి.రాచపల్లెలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కురబలకోటలో... నివాళులర్పిస్తున్న విద్యార్థులు



పీలేరు: నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు



పెద్దతిప్పసముద్రం: నివాళులు అర్పిస్తున్న మండల పరిషత్ అధికారులు, సిబ్బంది



కలకడలో చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



వాల్మీకిపురంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



పెద్దమండ్యంలో...

పీలేరులో ఎమ్మెల్యే నల్లారి విస్తృత పర్యటన

పీలేరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని పీలేరు, అగ్రహారం, ఎర్రగుంటపల్లె పంచాయతీల్లో ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి సోమవారం విస్తృతంగా పర్యటించారు. పలువురు నాయకులు, కార్యకర్తలను పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకుంటున్న అగ్రహారం పంచాయతీ యనుములవారిపల్లెకు చెందిన జనార్ధన్ రెడ్డి ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎర్రగుంటపల్లె పంచాయతీ బసిరెడ్డిగారిపల్లెలో అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటరమణారెడ్డి, ముడుపుల వేములపల్లెలో భక్తవత్సల రెడ్డి, తండ్రి వియోగం పొందిన మారం రెడ్డిగారిపల్లెకు చెందిన గోవర్ధన్ రెడ్డిని పరామర్శించారు. పీలేరు పట్టణం రాజీవ్ నగర్ కాలనీలో ఇటీవల మరణించిన రియాజుల్లా ఇంటికి వెళ్లి ఆయ న కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం నగరిపల్లెలో ఏనుగుల కారణంగా పంట నష్టపోయిన 11 మంది రైతులకు రూ.1.16 లక్షల పరిహారం అందజేశారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు యల్లెల రెడ్డప్ప రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అమరనాథరెడ్డి, కోటపల్లె బాబు, లడ్డూ జాఫర్, రెడ్డిబాషా, షౌకత్ అలీ, లక్ష్మీకర, రెడ్డిశేఖర, కోటపల్లె శ్రీనాథరెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, నల్లారి రియాజ్, అతార్ చాను, బుజ్జు, నౌలాక్, రమాదేవి, గాంధీ, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు పరిహారం చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి

ఉపాధ్యాయురాలి మృతి బాధాకరం

కలకడ:చిత్తూరు జిల్లా పుంగనూరు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలు శారద మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. విషయం తెలుసుకున్న ఆయన కలకడ మండలం ఎర్రయ్యగారిపల్లెకు వెళ్లి మృతదేహానికి పూల మాల వేసి నివాళుల ర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట నాయకులు పొత్తూరి ప్రభాకర్‌నాయుడు, రైస్‌మిల్ రమణ, ఇంజేటి తారకేశ్వర, మెకానిక్ ఈశ్వర ఉన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి):అగ్ని మాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు సోమవారం మదనపల్లె అగ్నిమాపక కేంద్రంలో మద నపల్లె డీఎస్పీ మహేంద్ర జెండా ఊపి ప్రారంభించా రు. ఈ సందర్భంగా కర పత్రాలను ఆవిష్కరించారు. అనంతరం అగ్రిమాపక శకటాలతో ర్యాలీగా వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రజలకు అవగాహన క ల్పించారు. ఈసందర్భంగా డీ ఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణకై ఎఫ్ఆర్ఎల్ఎస్ కేబుల్స్‌ను వాడాలని, ఎంసీ బీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఏడాది ఆథరైజ్డ్ ఎలక్ట్రీషియన్‌తో చెక్ చేయించాలన్నారు. బహుళ అంతస్తు భవనాల్లో బ్రీతింగ్ బాల్కనీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల కు మదనపల్లె అగ్నిమాపక కేంద్రంలో అగ్ని ప్రమాదాల నివారణ పరికరాల పై అవగాహన కల్పించారు. ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరక అగ్నిమాపక వారోత్స వాలు నిర్వహిస్తునట్లు అగ్నిమాపక కేంద్ర అధికారి శివప్ప తెలిపారు.

వాల్మీకిపురం: వాల్మీకిపురం అగ్నిమాపక కేంద్రం వద్ద సోమవారం వారోత్సవాల కార్యక్రమాలపై పోస్టర్లు ఆవిష్కరించారు. ఫైర్ స్టేషన్ అధికారి బాబయ్య, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఫైర్ సిబ్బంది కిరణ్‌కుమార్, శ్రీనివాసులు, రాజగోపాల్‌నాయక్, మురళి, మోహన్‌నాయక్, కిరణ్‌బాబు, వెంకటరమణ, రవి, ఇమ్రాన్, బలరాం నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభిస్తున్న డీఎస్పీ మహేంద్ర

పీలేరు రూరల్: వేసవిలో అగ్రిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని పీలేరు అగ్నిమాసక కేంద్ర అధికారి ఎస్. మస్తాన్ అన్నారు. సోమవారం పీలేరులో అగ్నిమాపక వారోత్స వాలను దుర్గాగ్యాస్ అధినేత బీ. అమరేంద్రనాయక్ కరపత్రాలు ఆవిష్కరించి ప్రారంభించారు.

ములకలచెరువు: అగ్నిప్రమాదాల పట్ల జాగ్రత్తలు పాటించాలని ఎక్సైజ్ సీఐ మాధవి, అగ్నిమాపక కేంద్రం అధికారి నరసింహులు సూచించారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించారు.

నేడు కురబలకోట మండల సమావేశం

కురబలకోట, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్యసమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గంగయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సమావేశానికి జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొనాలని కోరారు.

టీటీడీ గోశాలపై తప్పుడు ప్రచారం

● తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి

ములకలచెరువు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): టీటీడీ గోశాలలో ఆవుల మరణాలపై కరుణాకర్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నాడని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆరోపించారు. ముల కలచెరువులో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోట్లాది మంది ప్రజల మనోభావాలు దెబ్బ తీసేలా టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారంతో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. అలజడి సృష్టిం చి ప్రశాంతకు భంగం కలిగించేందుకు వైసీపీ రోజుకో తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. గోశాలలో వంద ఆవులు చనిపోయాయని చేసిన ఆరోపణ లు పూర్తిగా అవాస్తవమన్నారు. గోశాలలో ఆవులు చనిపోయినట్లు చూపించిన ఫొటోలు ఇక్కడివి కాదన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, నాయకులు సుబ్బి నాయుడు, ప్రసాద్‌రెడ్డి, ఎర్రంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి

మల్లయ్యకొండ ఆలయానికి గోవు అందజేత

తంబళ్లపల్లె, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లయ్యకొండ దేవస్థానానికి రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు డేరంగుల చంద్ర ఆవు, దూడను అందజేశారు. సోమవారం చంద్ర, భారతి దంపతులు కుటుంబ సమేతంగా మల్లయ్యకొండ ఆలయానికి వెళ్లి మల్లికార్జున స్వామిని దర్శించుకుని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆవు, దూడలకు పూజలు చేసి వాటిని ఆలయ ఈవో మునిరాజుకు అప్పగించారు. వాటి మేత కోసం రూ.5వేలు విరాళం అందచేశారు. ఆలయం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉత్తమ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి నాయుడు, సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రామచంద్ర, నరేంద్రనాయుడు, తదితరులు ఉన్నారు. ఇంటర్ పరీక్షా ఫలితాలు వెలువడిన సందర్భంగా పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, భక్తులు కుటుంబసమేతంగా స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఈవో మునిరాజ, కూటమి నాయకుడు ఉత్తమ్‌రెడ్డి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.



ఆవు, దూడకు పూజలు చేస్తున్న దాత చంద్ర, కుటుంబసభ్యులు

ములకలచెరువులో 'జబర్దస్త్' సభ్యులు

ములకలచెరువు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ములకల చెరువులో ఆదివారం రాత్రి జబర్దస్త్ టీం నటులు సందడి చేశారు. స్థానిక ఆక్స్‌ఫర్డ్ స్కూల్ వార్షికోత్సవాల్లో జబర్దస్త్ టీం నటులు రాజమౌళి, అప్పారావు, వినోద్, శాంతి స్వరూప్ ఆడి, పాడారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లె జయచంద్రారెడ్డి హాజరయ్యారు. శారద, ఆక్స్‌ఫర్డ్ పాఠశాలల చైర్మన్ సనత్‌కుమార్, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.



జబర్దస్త్ టీం సభ్యులు

శివాలయానికి ఉత్సవ విగ్రహాలు అందజేత

పెద్దతిప్పసముద్రం ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రసన్న పార్వతీ సమేత విరూపాక్షేశ్వర స్వామి ఆలయానికి సోమవారం సనగరం శివరామ శర్మ, శ్రీమతి లలితమ్మ జ్ఞాపకార్థం గుంటూరులో ఉంటున్న వారి కుమారుడు సనగరం బాల సుబ్రమణ్యాం, శారదాదేవి దంపతులు రూ.1,55,000 విలువ చేసే లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను అందజేసినట్లు ఆధ్యాత్మిక వేత్త సనగరం పట్టాభిరామయ్య తెలిపారు. స్వాతి నక్షత్రం సందర్భంగా సోమవారం ఆలయంలో నూతన విగ్రహాలకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన వేదపండితులు కన్నాస్వామి, పణితేజస్వామి, మణికంఠస్వామి కళాకర్షణ హోమం, పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని సుందరంగా అలంకరించి పూజలు చేశారు. నక్షత్ర హారతి, పంచహారతి, సప్తహారతి సమర్పించారు. అనంతరం తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు.



నూతన ఉత్సవ విగ్రహాలకు పూజలు చేస్తున్న అర్చకుడు

'వక్ఫ్ బిల్లు వ్యతిరేక కార్యక్రమాలకు మద్దతు'

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నెల్లూరులో రాజ్యాంగ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు బృందం పాల్గొని మద్దతు పలికింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భవిష్యత్‌లో మైనార్టీలు ఎక్కడ వక్ఫ్ సవరణ చట్టంపై వ్యతి రేకంగా నిర్వహించే కార్యక్రమాలకు తమ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు గిన్నెల మనోహర్‌రెడ్డి, వెంకటేశ్, సయ్యద్, సంతోష్‌కుమార్, చరణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు

ఉత్తమ విద్యార్థికి సన్మానం

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితం సాధించిన విద్యార్థిని సోమవారం రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఈశ్వరమ్మ కాలనీకి చెందిన ఎండీ యూ వాహన ఆపరేటర్ కనుగొండ చంద్ర మోహన్, విజయలక్ష్మి దంపతుల కుమారుడు కనుగొండ ఛాయ కృష్ణ 984 సాధించాడు. దీంతో ఆ విద్యార్థిని సన్మానించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని సన్మానిస్తున్న రేషన్ డీలర్స్ సంఘం నాయకుడు మౌలాలి

ఇరువర్గాల ఘర్షణ: నలుగురికి గాయాలు

పీలేరు రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఇరువర్గాలు పరస్పరం దాడులు చేసుకోవడంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. తిమ్మాపురం వడ్డిపల్లెకు చెందిన కిరణ్‌కుమార్, వెంకట రమణ వర్గాలు ఘర్షణ పడ్డారు. ఈ దాడిలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి త రలించారు. తీవ్రంగా గాయపడిన వారిలో రవి, తేజస్, శ్రావణి, వెంకటరమణ ఉన్నారు. వీరిలో వెంకటరమణ పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. ఘర్షణ విషయం తెలుసుకున్న కేవీపల్లె ఎస్ఐ వి. చిన్నరెడ్డెప్ప తన సిబ్బందితో గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ఘర్షణకు దారితీసిన పరిస్థితులపై గ్రామంలో ఆరా తీశారు.